ప్రజాశక్తి

మంగళవారం 24 జనవరి 2023 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

మొవ్వ తహశీల్దారు కార్యాలయం ధర్నా చేస్తున్న కౌలు రైతు, రైతు సంఘాల నేతలు ఎం.హరిబాబు, ఆర్.రఘు తదితరులు; తహశీల్దారుకు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

దెబ్బతిన్న ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలి

- ఎపి కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిబాబు
- మొవ్వ తహశీల్దారుతో రాయబారం విజయవంతం

ప్రజాశక్తి - మొవ్వ : మాండూస్ తుపాను కారణంగా 25 శాతం వరకూ దెబ్బతిన్న ధాన్యాన్ని పూర్తి మద్దతు ధరకు కొనుగోలు చేయాలని ఎపి కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి మాగంటి హరిబాబు డిమాండ్ చేశారు. ధాన్యం కొనుగోలు విషయంలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఎపి కౌలు రైతు సంఘం మొవ్వ మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కృష్ణాజిల్లా మొవ్వ తహశీల్దారుతో సోమవారం నిర్వహించిన రాయబారం విజయవంతమైంది. ఈ సందర్భంగా రంగు మారిన ధాన్యాన్ని ప్రదర్శిస్తూ కొద్దిసేపు ధర్నా చేశారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ పనులపై ఉన్న వరి తడవటం, తడి పొడితో ఉన్న పనలను హడావుడిగా కుప్పలు వేయడంతో ధాన్యం రంగు మారి, పాయ వచ్చిందన్నారు. వర్షం నీరు కుప్పల్లోకి చేరడంతంతో ధాన్యం దెబ్బతినిపోయిం దన్నారు. ఇదే అదునుగా భావించిన మిల్లర్లు దోపిడీకి తెరతీశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ధాన్యం బస్తా రూ.800 నుండి రూ.1000లోపే కొనుగోలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్‌బికెల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి కావాల్సి ఉండగా, నిబంధనలకు విరుద్ధంగా మిల్లర్లు తమ హవా సాగిస్తూ రైతులను దోచుకుంటున్నారని విమర్శించారు. తుపాను బాధిత రైతులకు ఇంతవరకు పరిహారం కూడా ఇవ్వలేదన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు ప్రైవేటు వడ్డీలకు అప్పులు తెచ్చి వరి నూర్పిళ్లు చేస్తున్నారని చెప్పారు. ఆర్‌బికెల్లోనే ధాన్యం ధర నిర్ధారించాలని, ధాన్యం సేకరణకు అవసరమైన గోనె సంచులు అందుబాటులో ఉంచాలని, అన్ని ఆర్‌బికెల్లో నూక, పాయ శాతాలను తెలియజేసే వసతులను కల్పించాలని కోరారు. ఆర్‌బికెల్లో నిర్ధారించిన

(మిగతా 6లో)

విజయవాడ ఎంబి విజ్ఞాన కేంద్రం వద్ద చే గువేరా కుమార్తె అలైద గువేరా, మనుమరాలు ఎస్తిఫినా గువేరాకు ఘన స్వాగతం పలుకుతున్న దృశ్యం

సమానత్వం కోసం పోరాటం

క్యూబా సంఘీభావ సభలో చే గువేరా కుమార్తె అలైద గువేరా

ప్రధాన వార్త మెయిన్ పేజీలో, మరికొన్ని వార్తలు, చిత్రాలు టాబ్లాయిడ్ లోపలి పేజీల్లో

8,9 తేదీల్లో మహిళా ఫెస్ట్

ప్రత్యేకంగా 'మనసులో మాట'

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : మహిళల్లో సృజనాత్మక శక్తిని వెలికితీసేందుకుగాను తరుణీ తరంగాలు ఆధ్వర్యంలో ఫిబ్రవరి 8, 9 తేదీల్లో విజయవాడ మొగల్‌రాజపురంలోని సిద్ధార్థ ఆడిటోరియంలో మహిళా ఫెస్ట్ నిర్వహించనున్నట్లు తరుణీ తరంగాలు అధ్యక్షులు డాక్టర్ రావి శారద తెలిపారు. నగరంలోని బాలోత్సవ్ భవన్‌లో సోమవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ 5వ సారి నిర్వహించే ఈఫెస్ట్‌లో విద్యార్థులకు 123, మహిళలకు 12 రకాల పోటీలను నిర్వహించనున్నామని చెప్పారు. తరుణీ తరంగాలు కార్యదర్శి డి.రమాదేవి మాట్లాడుతూ ఈసారి ప్రత్యేకంగా 'మనసులో మాట' అనే కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో మహిళా ఫెస్ట్ నిర్వాహకులు కె.శ్రీదేవి, సరోజ, రాజేశ్వరి, ఝాన్సీ, కావూరి సత్యవతి, వడ్డాది సూర్యకుమారి తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలకు వైసిపి స్టిక్కర్లు

కేంద్ర మంత్రి భారతి ప్రవీణ్ పవార్ ఆగ్రహం

ప్రజాశక్తి - గుడివాడ : కేంద్ర ప్రభుత్వ పథకాలకు వైసిపి స్టిక్కర్లు పెట్టుకోవడానికి జగన్ ప్రభుత్వం సిగ్గుపడడంలేదని కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి భారతి ప్రవీణ్ పవార్ అన్నారు. సోమవారం స్థానిక వికెఆర్ అండ్ వియన్‌బి ఇంజినీరింగ్ కళాశాలలో బిజెపి కృష్ణాజిల్లా కార్యకర్తల విస్తతస్థాయి సమావేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు గుత్తికొండ శ్రీరాజబాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో కేంద్ర మంత్రి భారతి ప్రవీణ్ పవార్, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు, రాష్ట్ర నాయకులు రామినేని వెంకటకృష్ణ మాట్లాడారు. కేంద్ర మంత్రి భారతీ ప్రవీణ్ పవార్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీని చూసి వైసిపి ప్రభుత్వానికి భయం పట్టుకుందన్నారు. కేంద్ర పథకాల పేర్లను మార్చి తమవిగా ప్రచారం చేసుకుంటోందని విమర్శించారు. అవినీతి రాజకీయాలు, అసమర్ధ నాయకత్వంతో ఆంధ్రప్రదేశ్ నష్టపోతోందన్నారు. విధ్వంసాలతోనే జగన్ పాలన సాగుతోందన్నారు. కేంద్ర పథకాల పేర్లు మార్పు చేసి రాష్ట్ర ప్రభుత్వం చేసుకుంటున్న ప్రచారాన్ని ప్రజలకు వివరిస్తామన్నారు. పార్టీని బలోపేతం చేసేందుకు కిందిస్థాయి నుండి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. రాష్ట్రానికి ఎం చేశారో చెప్పే దమ్ము వైసిపి ఎంఎల్‌ఎలకు ఉందా అని ప్రశ్నించారు. అసభ్య పదజాలంతో రాష్ట్రంలో రాజకీయాలు నడుస్తున్నాయని విమర్శించారు. అనంతరం పలువురికి పార్టీ కండువకప్పి బిజెపిలోకి ఆహ్వానించారు.

సమావేశంలో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి భారతి ప్రవీణ్ పవార్

వాయు కాలుష్యం నియంత్రణపై దృష్టి

విజయవాడలో కార్యాచరణ ప్రణాళిక అమలు

ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి

నగరంలో రోజు రోజుకూ వాయు కాలుష్యం పెరుగుతోంది. గతంలో ఎన్నడు లేనివిధంగా కాలుష్యం ప పెరుగుతుండడంతో నగర పాలక సంస్థ దీనిని తగ్గించే చర్యలపై దృష్టి సారించింది. ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి (ఎపిపిసిబి), విఎంసి అమలు చేస్తున్న కాలుష్య నియంత్రణ కార్యాచరణ ప్రణాళిక వల్ల కొంత ఫలితం కనిపిస్తోంది. 2021 డిసెంబర్లో ఉన్న పిఎం10 లెవల్స్ 78.6 యుజి /ఎం 3 నుండి ఈ ఏడాది జనవరి 16వ తేదీ వరకు 68.67 యుజి /ఎం3కి తగ్గించడంలో ఈ ప్రణాళిక సహాయపడింది. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ (సిపిసిబి) నిర్దేశించిన ప్రమాణాల ప్రకారం...ఒక నిర్దిష్ట ప్రాంతంలో పిఎం 2.5 స్థాయి 40 యుజి /ఎం3కి మించకూడదు. ప్రపంచ ఆరోగ్య సంస్థ సవరించిన మార్గదర్శకాల ప్రకారం పిఎం 2.5 అనుమతించదగిన లెవల్స్ 5యుజి /ఎం3 మాత్రమే. ఈ నేపథ్యంలో సిపిసిబి జారీ చేసిన మార్గదర్శకాలను అనుసరించి నగరంలో పరిసర వాయు నాణ్యత సూచికను మెరుగుపరచడంపై విఎంసి దష్టి సారించింది. పెరుగుతున్న వాయు కాలుష్య సమస్యను పరిష్కరించడానికి అనేక రకాల యంత్రాలను కొనుగోలు చేసింది. 2025 నాటికి కాలుష్య స్థాయిలను తగ్గించేందుకు రూపొందించిన కార్యాచరణ ప్రణాళికను అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం జూన్ 2022లో విజయవాడతోపాటు విశాఖపట్నం నగరాలకు రూ.100 కోట్లు మంజూరు చేసినట్లు సమాచారం. కాలుష్య నియంత్రణకు సంబంధిచిన వాహనాలను కొనుగోలు చేసేందుకు నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్ (ఎన్‌సిఏపి) నిధుల నుండి రూ.38 కోట్లను వినియోగించినట్లు తెలిసింది. వీటితో వాయు కాలుష్యాన్ని అరికట్టేందుకు రోడ్ క్లీనర్లు, స్ప్రింక్లర్లు, వాక్యూమ్ లీఫ్ క్లీనర్లను విఎంసి కొనుగోలు చేసింది. అంతేకాకుండా గాలి కాలుష్యాన్ని ప్రభావితం చేసే దుమ్మును నివారించడానికి విఎంసి వారు ఎంజి రోడ్, ఏలూరు రోడ్, మ్యూజియం రోడ్‌తో పాటు ఇతర ప్రధాన రహదారులపై రోజుకు రెండుసార్లు నీటిని చల్లుతున్నారు. అదేవిధంగా, ప్రధాన ట్రాఫిక్ జంక్షన్లలో వాటర్ ఫౌంటెయిన్ల మరమ్మతులు చేయడంపై దృష్టి పెట్టారు. అంతేకాకుండా గాలిలో మిశ్రమం స్థాయిలను పెంచడానికి కొన్ని కొత్త ఫౌంటెయిన్ల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ట్రాఫిక్ జంక్షన్లలో దుమ్మును తగ్గించేందుకు వాటర్ ఫౌంటెన్లు దోహదపడుతున్నట్లు అధికారులు చెబుతున్నారు.

బెనిఫిట్ మెడికల్ బజార్ ప్రారంభం

ప్రజాశక్తి-భవానీపురం: పేద, మధ్యతరగతి వర్గాల ప్రజలకు ఆరోగ్య భరోసాను కల్పిస్తూ కొనుగోలు ధరలకే మందుల విక్రయాలు అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని మాజీ మంత్రి, ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు అన్నారు. విద్యాధరపురంలోని సితార ఎదురుగా నూతనంగా నిర్మించిన బెనిఫిట్ మెడికల్ బజార్ మందుల దుకాణాన్ని ఎమ్మెల్యే సోమవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఫార్మశీ రంగంలో రెండున్నర దశాబ్దాల అనుభవం ఉన్న తాతా వెంకట సుబ్రహ్మణ్యం బెనిఫిట్ మెడికల్ బజార్‌ను ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మందుల విక్రయాలపై 20 నుంచి 80 శాతం వరకు రాయితీ ఇవ్వడంతో పాటు కేవలం రూ.10కే అనుభవజ్ఞులైన వైద్యుల పర్యవేక్షణలో వైద్య సేవలు అందించడం గొప్ప విషయమన్నారు. బెనిఫిట్ మెడికల్ బజార్ అధినేత తాతా వెంకట సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఫార్మా రంగంలో తమకున్న 25 సంవత్సరాల అనుభవాన్ని మేళవించి వ్యాపారాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. అదేవిధంగా ప్రత్యేకంగా రూపొందించిన వెబ్‌సైట్, మొబైల్ యాప్స్ ద్వారా మందులను రాయితీ ధరలకే ఇవ్వడంతో పాటు డోర్ డెలివరీ సౌకర్యం అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీనటి నవీనా జాక్సన్, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మీ, మురళీకృష్ణ పాల్గొన్నారు.

బెనిఫిట్ మెడికల్ బజార్‌ను ప్రారంభిస్తున్న వెలంపల్లి

కూలి పెంచాలని ముఠా కార్మికుల ధర్నా

ప్రజాశక్తి-తిరువూరు: సివిల్ సప్లయిలో పనిచేస్తున్న ముఠా కార్మికుల కూలి పెంచాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో తిరువూరులోని సివిల్ సప్లయి గోదాము వద్ద కార్మికులు సోమవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి బి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కూలి పెంచకుండా కాలయాపన చేస్తుందన్నారు. తక్షణమే సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలను అమలుచేయాలని, లేనిపక్షంలో ఫిబ్రవరి మొదటి వారు నుండి కార్మికులు నిరవధికంగా సమ్మెలోకి వెళ్తారని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సివిల్ సప్లయ్ యూనియన్ జిల్లా నాయకులు బల్లిపర రమేష్, మరకాల ఇశ్రాయేలు, అలవాల వెంకటేశ్వరావు, మరకాల రాము, కార్మికులు పాల్గొన్నారు.

దుర్గమ్మ సన్నిధిలో 'తుపాకుల గూడెం' యూనిట్

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మను 'తుపాకుల గూడెం' సినిమా యూనిట్ సోమవారం దర్శించుకుంది. ఈ సందర్భంగా దేవాలయ అధికారులు వారికి స్వాగతం పలికి అమ్మవారి దర్శనం చేయించారు. ఫిబ్రవరి మూడో తేదీన తుపాకుల గూడెం చిత్రం విడుదల కానుంది. వారధి క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మించిన తుపాకుల గూడెం చిత్రంలో హీరోలుగా ప్రవీణ్ ఖండేలా, శ్రీకాంత్ రాథోడ్ హీరోయిన్‌గా మఖానా శివరామిరెడ్డి నటించారు. ఈ సినిమాకు స్టోరీ రైటర్ సంతోష్, దర్శకత్వం జయదీప్ విష్ణు వహించారు. ఈ చిత్రం ఫ్యామిలీ ఎంటర్‌టైన్‌మెంట్ మాస్ ఎలిమెంట్స్‌తో కుటుంబ సమేతంగా చూడదగిన చిత్రమని కథానాయకులు తెలిపారు.

అంబాపురంలో రైతుల ఆందోళన

ప్రజాశక్తి-విజయవాడరూరల్: గొల్లపూడి- చినఅవుటుపల్లి నేషనల్ హైవేకి సరిహద్దు గోడలు నిర్మించవద్దని రైతులు ఆందోళన చేపట్టారు. సోమవారం విజయవాడ రూరల్, గన్నవరం మండలాలకు చెందిన రైతులు ధర్నా చేశారు. నేషనల్ హైవే కాంట్రాక్ట్ సంస్థ అంబాపురం గ్రామం వద్ద రోడ్డుకు 30 అడుగులు వదిలి సరిహద్దు గోడల నిర్మాణానికి గడ్డర్లు పాతుతుండగా సమీప గ్రామాల రైతులు కొందరు పనులు ఆపాలని నిరసన వ్యక్తం చేశారు. రైతులు పండించిన వ్యవసాయోత్పత్తులు తీసుకెళ్లేందుకు రహదారి సదుపాయం లేకుండా మూసివేస్తున్నారని ఆరోపించారు. జాతీయ రహదారికి సర్వీసు రోడ్డు ఉంటుందని చెబితే భూములు ఇచ్చామన్నారు. ప్రస్తుతం సర్వీసు రోడ్డు లేదని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. రైతులకు న్యాయం చేయాలని నిరసన కారులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం కు పలు రాజకీయ పార్టీ నాయకులు మద్దత్తు పలికారు. నున్న, సూరంపల్లి, పాతపాడు, కండ్రిక, నైనవరం, అంబాపురం గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

రక్తదానంపై అవగాహన అవసరం

ప్రజాశక్తి-వన్‌టౌన్: రక్తదానంపై ప్రతిఒక్కరూ అవగాహన పెంచుకోవాలని కెబిఎన్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.నారాయణరావు అన్నారు. కళాశాల జువాలజీ, జాతీయ సేవా పథకం, రెడ్‌రిబ్బన్ క్లబ్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో కళాశాలలోని డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థులకు బ్లడ్ గ్రూపింగ్ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ప్రారంభించిన డాక్టర్ నారాయణరావు మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ రక్తాన్ని అందించి తోటివారి ప్రాణాలను కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ ఎం.వెంకటేశ్వరరావు, పీఎల్ రమేష్, జీ కపాజయశ్రీ, బోటనీ విభాగాధిపతి ఎస్‌కే అలీబాషా, ఎన్‌ఎస్‌ఎస్ ఆఫీసర్లు వీ శేషగిరిరావు, డి.పవన్‌కుమార్, ఎన్ సాంబశివరావు పాల్గొన్నారు.

పొదుపుతో భవిష్యత్‌ను తీర్చిదిద్దుకోవాలి

ప్రజాశక్తి-వన్‌టౌన్: చిన్ననాటి నుండి పొదుపు నేర్చుకోవడం ద్వారా భవిష్యత్తుకు చక్కటి ప్రణాళిక ఏర్పర్చుకోవాలని భవానీపురం ఎల్ఐసి ఆఫ్ ఇండియా బ్రాంచ్ మేనేజర్ జగదీష్‌బాబు తెలిపారు. భారతీయ జీవిత బీమా సంస్థ ప్రతి సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు 'బెస్ట్ స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్' అనే ఒక పురస్కారాన్ని అందిస్తోంది. ఈ సందర్భంగా సోమవారం విద్యాధరపురం దళవాయి సుబ్బరామయ్య నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాల, మరియు మైలపల్లి పోలీస్ నగరపాలక సంస్థ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు పది మందికి ఉత్తమ విద్యార్థుల పురస్కారాన్ని అందించారు. ఈ సందర్భంగా జగదీష్‌బాబు మాట్లాడుతూ జీవిత బీమా సంస్థ ద్వారా ప్రజలకు అనేక రకాల సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. భవానీపురం బ్రాంచ్ సహాయ మేనేజర్ కె.శోభన్‌బాబు మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుండి క్రమశిక్షణ, సమయపాలనతో పాటు పొదుపుని కూడా అలవాటు చేసుకుంటే రాబోయే రోజుల్లో వారి విద్యా అవసరాలకు డబ్బులు ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాతంగి కోటయ్య, ఎల్ఐసి ఏజంట్ పులిపాటి కనకదుర్గ, సిహెచ్‌విఎస్‌వి ప్రసాద్, పి రంగారావు పాల్గొన్నారు.

యువగళం పాదయాత్రను విజయవంతం చేయాలి : ఉమా

ప్రజాశక్తి మైలవరం: టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రను విజయవంతం చేయాలని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు కోరారు. మైలవరంలోని విగ్నేశ్వర స్వామి ఆలయంలో పాదయాత్ర విజయవంతం కావాలని 400 కొబ్బరికాయలు కొట్టి సోమవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహం వద్ద లోకేష్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు.

18 అర్జీలు

ప్రజాశక్తి-విజయవాడ: సమస్యలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. విఎంసిలో సోమవారం స్పందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో నగర ప్రజల నుంచి 18 అర్జీలను కమిషనర్ స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ...ప్రజాసమస్యల పరిష్కారానికి అధికారుల నుంచి వచ్చిన అర్జీలపై దృష్టి సారించాలని ఆదేశించారు. అర్జీలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమస్య పునరావతం కాకుండా వేగవంతంగా పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నగర పరిశుభ్రతకు సహకరించాలి: కమిషనర్

ప్రజాశక్తి-విజయవాడ: చెత్తను వీధుల్లో, డ్రైయిన్లలో పడేయకుండా నగర పరిశుభ్రతకు ప్రజలు సహకరించాలని నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ కోరారు. సోమవారం 26వ డివిజన్ మాచవరం డౌన్, 25వ డివిజన్ దుర్గాపురం సాంబమూర్తి రోడ్డు, 4వ డివిజన్ గురునానక్ కాలనీ ప్రాంతములోని పలు వీధులలో పారిశుధ్యం, అండర్ గ్రౌండ్ డ్రైయినేజి నిర్వహణ విధానాన్ని పరిశీలించి సంబంధిత అధికారులకు కమిషనర్ పలు ఆదేశాలు ఇచ్చారు. నగరపాలక సంస్థకు సంబంధించి ప్రభుత్వ నిభంధనలకు అనుగుణంగా యూజర్ ఛార్జీలు సక్రమముగా వసూలు చేయాలని సంబంధిత అధికారులను సూచించారు. డ్రైయిన్‌లలో నీటి పారుదలకు అడ్డంగా ఉన్న చెత్త, వ్యర్థములను తొలగించాలని, నూరు శాతం డోర్ టు డోర్ బాస్కెట్ కలెక్షన్ జరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రజారోగ్య శాఖాధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్స్) కె.వి సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు పూర్తి చేయాలి: విష్ణు

ప్రజాశక్తి-విజయవాడ: పెండింగ్‌లో ఉన్న వివిధ ప్రాజెక్టుల పనులను సత్వరమే పూర్తి చేయడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే మల్లాది విష్ణు అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జాయింట్ కలెక్టర్ శ్రీవాస్ నుపూర్ అజయ్ కుమార్, సబ్ కలెక్టర్ అదితి సింగ్ సోమవారం విజయవాడ నగరపాలక సంస్థ కామండ్ కంట్రోల్ రూమ్‌లో సెంట్రల్ నియోజకవర్గ పలు అభివద్ధి పనుల పురోగతి, ఇంకా చేపట్టవలసిన చర్యలపై సమీక్షించి పలు ఆదేశాలు ఇచ్చారు. ముందుగా గుణదల ఆర్.ఓ.బి, మధురానగర్‌లో నగరపాలక సంస్థ అధ్వర్యంలో జరుగుతున్న ఆర్‌యుబి నిర్మాణ పనుల వివరాలపై చర్చించారు. ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పూర్తి చేయడానికి ప్రణాళికలను రూపొందించుకొని పనులు వేగవంతము చేయడానికి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే విష్ణు కోరారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ చీఫ్ ఇంజనీర్ యం.ప్రభాకరరావు, జాయింట్ డైరెక్టర్ (అమత్) లత, సిటీ ప్లానర్ ప్రసాద్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ బాలాజీ, శ్రీనివాసు పాల్గొన్నారు.

మధురానగర్ వాసుల ఇబ్బందులపై వినతి

ప్రజాశక్తి-విజయవాడ: మధురానగర్‌కు సరైన దారి లేక స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారని, ఇటువంటి పరిస్థితుల్లో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న రైల్వే అండర్ బ్రిడ్జీ (ఆర్‌యుబి) నిర్మాణ పనులను సత్వరమే పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని మాజీ కార్పొరేటర్ పిల్లి లక్ష్మీతులసి విఎంసి అధికారులను కోరారు. ఈ మేరకు ఆమె సోమవారం నగరపాలక సంస్థ కమాండ్ కంట్రోల్ రూమ్‌లో జరిగిన స్పందన కార్యక్రమంలో ఎసిజికి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మీ తులసి మాట్లాడుతూ...గత నాలుగు సంవత్సరాల నుంచి మధురానగర్‌కు రహదారి లేక ప్రజలు కష్టాలకు గురి అవుతున్నారని అన్నారు. ప్రతి గంట, అరగంటకు రైల్వేగేటు పడి, ట్రాఫిక్ జామ్ అయ్యి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. సమయానికి అంబులెన్స్‌లు రాక గతుకుల రోడ్లలో ఆటోలలో రోగులను తీసుకెళ్తుంటే ఇబ్బందులు తప్పడం లేదన్నారు. సరైన దారి సదుపాయం లేక సిటీ బస్సు సదుపాయంను కోల్పోవాల్సి వస్తోందన్నారు.

జల్ జీవన్ మిషన్ పనులు ప్రారంభం

ప్రజాశక్తి-రెడ్డిగూడెం: రెడ్డిగూడెం గ్రామం దళితవాడలో 54 లక్షల రూపాయలతో జలజీవన్ మిషన్ ద్వారా చేపట్టబోయే పైప్‌లైన్ పనులకు జెడ్పీటీసీ సభ్యులు పాలంకి విజయభాస్కర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లాది రాణి, వైస్ ఎంపీపీ చాట్ల రబర్ట్, మండల అధ్యక్షులు బలగాని తిరుపతిరావు, ఎంపీటీసీ సభ్యులు కుప్పిరెడ్డి వరప్రసాద్‌రెడ్డి, ఉయ్యూరు భరత్‌కుమార్‌రెడ్డి, బీమిరెడ్డి గోపిరెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ కళ్యాణి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మత్స్య సహకార సంఘం ఎన్నిక

ప్రజాశక్తి-విజయవాడ రూరల్ : పైడూరుపాడు గ్రామంలో మత్స్య సహకార సంఘానికి సోమవారం ఎన్నికలు జరిగాయి. ఎన్నిక ప్రక్రియను ఎన్నికల అధికారి పి.అఖిల నిర్వహించారు. సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా రెంటపల్లి కోటేశ్వరరావు, సంసోన్, కార్యదర్శిగా మందా ఏసురత్నం, కమిటీ సభ్యులుగా సరిపల్లి భాస్కర్‌రావు, కంభంపాటి మోషే, దొప్పాల దేవదానం, కె.నిరంజన్, పి.అశోక్, ఎం.మస్తానరావు ఎన్నికయ్యారు. అయితే రాయనపాడు మత్స్య సహకార సంఘ ఎన్నికలు వాయిదా పడ్డాయి. సంఘ సభ్యులుకు ముందస్తు గా తెలియజేయలేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. రాజకీయ పలుకుబడితో అధికారులు ఎన్నికలు నిలుపుదల చేశారని ఆరోపించారు. దీంతో సభ్యులు స్థానిక శాంతినగర్‌లో రహదారి పై నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికలు వెంటనే నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు.

బాల్య వివాహాల నిర్మూలన అందరి బాధ్యత

ప్రజాశక్తి-వన్‌టౌన్: బాల్య వివాహాలు లేని సమాజం నిర్మాణం ద్వారానే సమాజం అభివద్ధి చెందుతుందని, బాలికల విద్య ద్వారానే సాధికారత సుసాధ్యమని 53వ డివిజన్ కార్పొరేటర్ మహాదేవ్ అప్పాజీ అన్నారు. సోమవారం ప్రియదర్శిని ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు నందు చైల్డ్ లైన్-1098, మహిళా పోలీసుల ఆధ్వర్యంలో "బాలికలకు బాల్య వివాహాలపై వ్యతిరేకంగా" అవగాహన సదస్సు నిర్వహించారు. చైల్డ్ లైన్ టీం సభ్యులు అబ్రహం మాట్లాడుతూ బాలికల అక్రమ రవాణా, బాలలపై హింసకు వ్యతిరేకంగా అందరూ కలిసి రావాలని కోరారు బాలలు ఆపదలో ఉంటే వెంటనే చైల్డ్ లైన్ - 1098 కు తెలియజేసి సహాయం పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ లైన్ టీం సభ్యులు అబ్రహం, సత్య, రాజ్యలక్ష్మి, మహిళా పోలీసులు భాను, రాగమై, సౌజన్య, లాయర్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

శాంసంగ్ గెలాక్సీ స్మార్ట్‌ఫోన్ల అమ్మకాలు

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: స్మార్ట్‌ఫోన్లలో అగ్రగామిగా ఉన్న శాంసంగ్ 5జీ గెలాక్సీ ఎ14 స్మార్ట్‌ఫోన్ల అమ్మకాలను ప్రారంభించినట్లు శాంసంగ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రాజు పుల్లన్ ఒక ప్రకటనలో తెలిపారు. గెలాక్సి ఎ14, ఎ23 ఫోన్లు ప్రత్యేకంగా యువత కోసం తయారుచేశారన్నారు. అత్యాధునిక సంకేతిక నైపుణ్యంతో ఎన్నో ఫీచర్లతో రూపొందించారని తెలిపారు. ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండే విధంగా, తయారాచేశారని అన్ని శాంసంగ్ డీలర్ల వద్ద లభ్యమవతుందని తెలిపారు.

పంట రుణాలు రద్దు చేయాలి

ప్రజాశక్తి-గన్నవరం : రైతుల, కౌలుదారుల పంట రుణాలు రద్దు చేయాలని ఏపీ రైతు సంఘం గన్నవరం మండల కార్యదర్శి సూరగాని సాంబశివరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 26వ తేదీన విజయవాడలో జరిగే ట్రాక్టర్ ర్యాలీని జయప్రదం చేయాలని కోరుతూ సోమవారం గన్నవరం సంఘ కార్యాలయంలో జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతాంగ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం మరింత చొరవ చూపాలన్నారు. అన్ని స్వామినాథన్ కమిషన్ సూచనల ప్రకారం సీ2ం50 ప్రకారం పంటలకు మద్దతు ధరల గ్యారెంటీ చట్టం చేయాలని కోరారు. విద్యుత్ బిల్లును వెనక్కి తీసుకోవాలన్నారు. రైతుల మోటార్లకు మీటర్లు పెట్టొద్దు అన్నారు. సమగ్ర పంటల భీమా చట్టం అమలు చేయాలని విన్నవించారు. రైతాంగ సమస్యలపై జరుగుతున్న ట్రాక్టర్ ర్యాలీలో గన్నవరం మండలం నుంచి రైతులు పెద్ద ఎత్తున తరలి వెళ్లాలని పిలుపునిచ్చారు. రైతు సంఘం మండల నాయకులు కొలుసు శ్రీమన్నారాయణ, ధర్మారావు, వీర్రాజు, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సాంబశివరావు

ఎస్ఎఫ్ఐ డైరీ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : భారతి విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) కృష్ణాజిల్లా కమిటీగా ప్రచురించిన 2023 డైరీని కష్ణాజిల్లా డీఈవో తాహెరా సుల్తానా సోమవారం ఆమె ఛాంబర్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిఈఓ మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తునే విద్యార్థులు చదువు వైపు ఆకర్షించే విధంగా వివిధ రకాల పోటీలు నిర్వహిస్తూ విద్యార్థులను చైతన్య పరుస్తున్న ఎస్ఎఫ్ఐకి అభినందనలు తెలియజేశారు. విద్యార్థుల్లో చైతన్యాన్ని నింపేందుకు సదస్సులు, సెమినార్లు నిర్వహించాలని సూచించారు. డైరీ ఆవిష్కరించిన వారిలో అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ యం.ఎ

అజీజ్, సూపరింటెండెంట్ నాగరాజు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పవన్ కుమార్, అధ్యక్షుడు సుఖేష్, మచిలీపట్నం నాయకులు కీర్తి తదితరులు పాల్గొన్నారు.

దుప్పట్ల పంపిణీ

ప్రజాశక్తి-నాగాయలంక : జనసేన పార్టీ అవనిగడ్డ మండల అద్యక్షులు గుడివాక శేషుబాబు పుట్టిన రోజు ను పురస్కరించుకుని అడ్వాన్స్ గా నియోజక వర్గంలోని యానాది కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ చేశారు. నాగాయలంక మండలం లోని పెదకమ్మవారి పాలెం, రేమాలవారిపాలెం, తలగడదీవి, సంగమేశ్వ రం, మర్రిపాలెం గ్రామాలలో 300 కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ చేశారు. యానాది మహానాడు రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి నక్కా విజయబాబు పాల్గొన్నారు.

సమస్యలు తెలుసుకుంటున్న ఎంఎల్ఎ

గ్రామ సచివాలయంలో ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-గన్నవరం : ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందరికీ అందాలని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కే సునీత ఆదేశించారు. మండలంలోని కేసరపల్లి గ్రామసచివాలయం-1ను సోమవారం ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. సచివాలయంలో సదుపాయలను పరిశీలించడంతో పాటు సిబ్బంది పనితీరును పర్యవేక్షించారు. అనంతరం సచివాలయ సిబ్బంది. హాజరు, రికార్డులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా సచివాలయం ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరుపై సిబ్బందితో ఆమె సమీక్షించారు. అర్హులైన ప్రతిఒక్కరు సంక్షేమ పథకాలు ద్వారా లబ్ది పొందే విధంగా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అనంతరం సచివాలయానికి వచ్చిన జగనన్న కాలనీలోని గహ నిర్మాణ లబ్దిదారులతో ఆమె ముచ్చటించారు. అనంతరం గ్రామ శివారులోని ఏలూరు కాలువ పక్కన ఉన్న వైఎస్సార్ జగనన్న కాలనీలోని లేఅవుట్ను సందర్శించారు. అనంతరం రైతు భరోసా కేంద్రాన్ని సందర్శించి ఆర్బికె ద్వారా రైతులకు అందిస్తున్న సేవలను గురించి తెలుసుకున్నారు. గుడివాడ డీఎల్పీవో సంపతికుమారి, ఎంపీడీవో కె. వెంకటేశ్వరరావు, సర్పంచి చేబ్రోలు లక్ష్మీమౌనిక, కార్యదర్శులుఎ మౌనిక పాల్గొన్నారు.

గడపగడపకూ మన ప్రభుత్వం

ప్రజాశక్తి-చల్లపల్లి : ప్రజలు మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి రావాలని కోరుకుంటున్నారని అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు అన్నారు. మండల పరిధిలోని పాత నడకుదురులో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రచురించిన కరపత్రాలను లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత వ్యవసాయానికి సక్రమంగా మీరు అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గొరిపర్తి సురేష్ బాబు, ఎంపీటీసీ డొక్కు దేవా, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

రైతుల ఇబ్బందులను పరిష్కరిస్తాం : తహసీల్దార్

ప్రజాశక్తి -మొవ్వ : ధాన్యం అమ్మకంలో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బదులను పరిష్కరిస్తామని తహశీల్దారు సిహెచ్. వీరాంజనేయ ప్రసాద్ రైతులకు హామీ ఇచ్చారు. తహసీల్దార్ మండలంలోని చినముత్తేవి ఆర్బికే ను సందర్శించారు. కౌలు రైతు సంఘం మండల కమిటీ సభ్యులు సంసోను నేతత్వంలో గ్రామానికి చెందిన దాదాపు ఇరవై మంది రైతులు తహశీల్దారును కలిసి తమ ఇబ్బందులను ఏకరువు పెట్టారు. స్పందించిన తహశీల్దారు ఆర్బికే నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు సరైన సేవలందించకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజా సంఘాల నేతలు, రైతులకు హామీ ఇచ్చిన విధంగా రైతలకు న్యాయం చేస్తామని అందులో బాగంగానే ఆర్బికేని సందర్శించినట్లు తహశీల్దారు రైతులకు వివరించారు.

నలుగురు జూదరుల అరెస్టు

ప్రజాశక్తి-ఘంటసాల

జూదాలు ఆడేవారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఘంటసాల ఎస్ఐ కుడిపూడి శ్రీనివాసు హెచ్చరించారు. మండల పరిధిలోని కొడాలి గ్రామంలో పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో పోలీసు సిబ్బందితో కలిసి సోమవారం ఎస్ఐ ఆకస్మిక దాడి నిర్వహించారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను అరెస్టు చేయడంతో పాటు వారి వద్ద నుంచి రూ. 2010ల నగదు స్వాధీనం చేసుకున్నారు.

నేతాజీకి ఘన నివాళి

ప్రజాశక్తి-నాగాయలంక : మాతృభూమి సేవకు తన జీవితాన్నీ అంకితం చేసిన నేతాజీ సుభాష్ చంద్రబోసును నేటి యువతరం ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా తెలుగదేశంపార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు తలశిల స్వర్ణలత అన్నారు. సుభాష్ చంద్రబోస్ 126వ జయింతిని పురస్కరించుకుని సోమవారం నాగాయలంక లోని సుభాష్ చంద్రబోస్ విగ్రహం సెంటర్లో నిర్వహించిన జయంతి కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. గ్రామ ప్రముఖులు తలశిల మోహన్కుమార్‌చౌదరి, తలశిల లీలామనోహార్ ,షేక్ జానీ, నాగిడి తాతారావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం :** వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మడుపల్లి బాలకష్ణమూర్తి, సెక్రటరీ చిప్పాడా చంద్రశేఖరరావు, టిఎస్ ఆర్ కే ప్రసాద్, మాస్టారు ముక్కామల సుబ్బారావు, వేషం ప్రసాద్ రావు, చెమట రామారావు, సద్గుర్తి శ్రీనివాసరావులు నేతాజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** స్థానిక శ్రీ సాయి విద్యానికేతన్ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సింగంశెట్టి ఆదినారాయణ, ఉపాధ్యాయులు తదితరులు నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. **ప్రజాశక్తి-కోడూరు :** కోడూరులోని జివి అకాడమీ స్కూల్ నందు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భ లింగారెడ్డిపాలెం గ్రామానికి చెందిన విశ్రాంత సైనికుడు యర్రంశెట్టి దామోదరరావుని పాఠశాల యాజమాన్యం ఘనంగా సత్కరించారు. అనంతరం డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. స్కూల్ చైర్మన్ వెంపటి గోపీచంద్, స్కూల్ ప్రిన్సిపల్ సిహెచ్ శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపల్ బడే శ్రీను, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** గాంధీ క్షేత్రంలోని టిడిపి కార్యాలయం వద్ద సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ పూలదండలు వేసి నివాళులర్పించారు పార్టీ నాయకులు కొల్లూరి వెంకటేశ్వరరావు, బండే రాఘవ, మెగావత్ గోపి, బర్మా శ్రీనివాసరావు, పాల్గొన్నారు. అలాగేజనసేన పార్టీ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో చంద్రబోస్ చిత్రపటానికి మండల పార్టీ అధ్యక్షులు గుడివా క శేషుబాబు పూలదండలు వేసి నివాళులర్పించారు. ఎంపీటీసీ సభ్యులు బొప్పన భాను పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నాగాయలంకలో...

గోడౌన్ నిర్మాణానికి భూమి పూజ

ప్రజాశక్తి-మోపిదేవి : రైతు సంక్షేమమే ధ్యేయంగా వైసీపీ ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు అన్నారు. మోపిదేవి మండలం కొక్కిలిగడ్డ ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో 40 లక్షల రూపాయలతో చేపట్టే మల్టీపర్పస్ గోడౌన్ నిర్మాణానికి సోమవారం రమేష్ బాబు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సౌకర్యార్థం 500 టన్నుల నిల్వ ఉంచే సామర్థ్యం గల భవన నిర్మాణం జరుగు తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు , వ్యవసాయ మార్కెటింగ్ సిబ్బంది, మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మట్టి తవ్వకాలను అరికట్టాలి

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ నియోజకవర్గ మండలాల్లో జరుగుతున్న అక్రమ మట్టి ఇసుక తవ్వకాలపై ఉన్నతాధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ కోరారు. సోమవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో మాట్లాడారు. మట్టి ఇసుక అక్రమ తవ్వకాలపై పత్రికలలో ప్రసారమాధ్యమాలలో వార్తలు వస్తున్నాయని గ్రామస్తులు రాజకీయ నాయకులు ఫిర్యాదు చేసినప్పటికీ మండల తాసిల్దారులు ఇతర అధికారులు స్పందించకుండా మౌనముద్ర వహించడం ఏమిటని ప్రశ్నించారు. ప్రస్తుత అధికారులు అక్రమార్కులకు కొమ్ము కాసే విధంగా వ్యవహరించడం విచారకరమన్నారు.

బాలల సంబరాలు క్రీడలు ప్రారంభిస్తున్న ప్రజా ప్రతినిధులు

బాలల సంబరాల పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-కోడూరు : బాలల సంబరాల పోటీలు స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో సోమవారం ప్రారంభించారు. కోడూరు మండలం ప్రతి సంవ త్సరం నిర్వహించే మండల స్థాయి బాలల సాంస్కతిక క్రీడా మరియు విద్యా విశాయిక అంశాలలో నిర్వహించే బాలల సంబరాలు బాలోత్సవ్ 2023 పేరిట కోడూరు శివారు స్వాతంత్ర పురం జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రారంభించారు. ఈకార్యక్రమంలో కోడూరు మండల జడ్పిటిసి సభ్యులు యాదవ రెడ్డి సత్యనారాయణ, గ్రామ సర్పంచ్ వెన్నా షైనీ, పిఎసిఎస్ అధ్యక్షులు పరిశే మాధవరావు, మండల విద్యాశాఖ అధికారి టీవీఎం రామదాసు, స్వతంత్ర పురం హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఆలా వెంకటరమణ , ప్రసాద్ , రమేష్ పాల్గన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు , మండల పీఈటీలు విద్యార్థులు పాల్గొన్నారు.

కేసు నమోదుపై అభ్యంతరం

ప్రజాశక్తి-బంటుమిల్లి : కత్తివెన్ను మండలం లక్ష్మీపురం గ్రామంలో బిల్లింగ్ వర్కర్స్ యూనియన్ భవన్ నిర్మాణ కార్మిక సంఘం నాయ కులపై గ్రామానికి చెందిన చిక్కాల ముత్యాలరావు అనే

బిల్డింగ్ యజమాని కేసు బనాయించడంపై సంఘ నాయకులు తహసీల్దార్‌కు, పోలీస్‌స్టేషన్‌లో అర్జీలు అందించారు. బిల్డింగ్ నిర్మాణం చేసిన మేస్త్రి బసవని సత్యనారాయణ సమస్య పరిష్కరించాలని యూనియన్ పెద్దలతో మాట్లాడడంపై యజమాని కేసు పెట్టడం ఎంతవరకు కరెక్ట్ అని నాయకులు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో శివ శ్రీనివాసరావు, బిల్డింగ్ వర్కర్స్ జిల్లా నాయకులు కొమ్మలపాటి రవి, లక్ష్మీపురం బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు తాతాజీ, గోపి, శ్రీను, నాగబాబు, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీలకు రామ్‌చంద్

ప్రజాశక్తి-విజయవాడరూరల్: నున్నలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న దాసరి రామ్‌చంద్

శ్రీఈశ్వర్ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెన్సింగ్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వజ్రాల భూపాల్‌రెడ్డి తెలిపారు. ఈ నెల 27వ తేదీ నుంచి 29వ తేదీ వరకు కర్నూలులో జరగనున్న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌జిఎఫ్ఐ) అంతర్ జిల్లాల ఫెన్సింగ్ పోటీల్లో కృష్ణాజిల్లా అండర్ - 17 జట్టుకు తమ విద్యార్థి ప్రాతినిధ్యం వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో సోమవారం జరిగిన కార్యక్రమంలో రామ్‌చంద్ శ్రీ ఈశ్వర్, ఫిజికల్ డైరెక్టర్ ముత్యాల వెంకటేశ్వరరావు, వ్యాయామ ఉపాధ్యాయుడు విజయ్ వర్మలను హెచ్‌ఎం భూపాల్‌రెడ్డి అభినందించారు.

శ్రీనిధి టెక్నో స్కూల్ వార్షికోత్సవం

ప్రజాశక్తి-తిరువూరు: తిరువూరు శ్రీనిధి టెక్నో స్కూల్ 13వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల ఆవరణలో సోమవారం స్పోర్ట్స్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భం గా శ్రీవాహిని ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపల్ రంగా నాగేంద్రబాబు ఒలంపిక్ జ్యోతిని ప్రారంభించారు. ఈ జ్యోతిని బైపాస్ రోడ్ నుండి బస్టాండ్ సెంటర్ వరకు విద్యార్థులు చేతబట్టి ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్కూల్ ఆవరణలో ఒలంపిక్ జ్యోతిని పాఠశాల చైర్మన్ పొట్రూ నాగేశ్వరావు స్వీకరించారు. బాలబాలికలకు వివిధ రకాల ఆటల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎం.కిషోర్‌బాబు, ప్రిన్సిపల్ ఆర్.వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వ్యాసరచనలో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: విజయవాడ విజిఆర్ డయాబెటిస్ అవేర్నెస్ చారిటీబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో



పట్టణంలోని శ్రీచైతన్య విద్యార్థులు ప్రతిభ చాటినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కె.లావణ్య తెలిపారు. సోమవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విజేతలకు మెమెంటోలు, సర్టిఫికెట్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం మురళీకష్ణ, వినోద్, డీన్ వి.కృష్ణ పాల్గొన్నారు.

ఉక్కును ప్రైవేటీకరించొద్దు : సిపిఐ

ప్రజాశక్తి-మైలవరం: విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరిస్తే ఊరుకునేదిలేదని సిపిఐ జిల్లా కార్యదర్శి సిహెచ్.కోటేశ్వరరావు

హెచ్చరించారు. ఈ నెల 30వ తేదీన జరగనున్న కార్మిక గర్జనకు సంఘీభావంగా సోమవారం నుండి మూడు రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న దీక్షల్లో భాగంగా సిపిఐ, ఎఐటియుసిల ఆధ్వర్యంలో సోమవారం రైతు బజార్ వద్ద దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటీకరణ నిర్ణయం మార్చుకొని ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బుడ్డి రమేష్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-తిరువూరు:** తిరువూరు వెంకట్రామ థియేటర్ సెంటర్లో సీపీఐ ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేశారు. దీక్షను సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి సీహెచ్.కోటేశ్వరరావు ప్రారంభించారు. అనంతరం ఆర్డీవో ప్రసన్నలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తూము కృష్ణయ్య, కొత్తపల్లి సుందరరావు, చిలుకూరి వెంకటేశ్వరరావు, షేక్ నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా వారోత్సవాలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాలు సందర్భంగా సోమవారం మండలంలోని చిల్లకల్లు గ్రామ సమీపంలో జియంఆర్ టోల్ గేట్ హైవే రోడ్డుపై వాహనదారులకు కట్టా శివరామ గౌడ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు నిబంధనలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రామారావు, సీనియర్ అసిస్టెంట్ మహ్మద్ ఆలాం, కానిస్టేబుల్ యన్.వెంకటేశ్వరావు, సిహెచ్ శరత్‌చంద్ర, హోంగార్డు వై సువర్ణరావు పాల్గొన్నారు.

ముగిసిన టి.కృష్ణ మెమోరియల్ నాటకోత్సవాలు

గౌరీ శంకర్‌ను సన్మానిస్తున్న నిర్వాహకులు

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: కొండపల్లి మున్సిపాలిటీలో సుంకర టి కృష్ణ మెమోరియల్ నాగార్జున కళాపరిషత్ ఆధ్వర్యంలో జరిగిన 15వ వార్షికోత్సవ నాటకోత్సవాలు ముగింపు సందర్భంగా ప్రముఖ నాటక రంగ విమర్శకులు విశ్లేషకులు స్నేహాలయ ఆర్ట్స్ విజయవాడ నిర్వహకులు బొజ్జ గౌరీ శంకర్‌కు ఘనసన్మానం జరిగింది. ఈ సందర్భంగా గౌరీ శంకర్ మాట్లాడుతూ తను బాల్యం నుంచి వామపక్ష భావజాలంతో పెరిగానన్నారు. ప్రజా జీవిత దర్పణాలే నాటిక రంగమని ఆయన అన్నారు. సమాజ హితం కోరి కునే విధంగా నాటికలను ప్రదర్శించినపుడు ప్రజల నుండి ఆదరణ ఎప్పటికి ఉంటుందన్నారు. నేటి సమాజంలో జరుగుతున్న అకృత్యాలను అన్యాయాలను ఎత్తి చూపాలని నాటక సమాజాలను ఆయన కో రారు. సమాజహితాన్ని కోరి ఆనాడు సుంకర టి కృష్ణ సినిమాలు తీశారన్నారు. అప్పటి పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని నిర్మించిన రేపటిపౌరులు నేటి తరానికి కూడా ఉపయోగపడుతుందన్నారు. ఇలాంటి సమాజ హితాన్ని కోరుకునే నాటక సమాజాలు మరిన్నీ ముందుకు రావాలని నాగార్జున కళాపరిషత్‌కళలను ప్రోత్సహించడానికి చేస్తున్న కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పరిషత్ నిర్వాహకులు దేవినేని కిషోర్‌కుమార్, ప్రముఖ సినీ దర్శకులు ఎంవి రఘు, సెన్సార్ బోర్డు అధ్యక్షులు మధుమోహనకృష్ణ, సినీ నటులు పిళ్ళా లక్ష్మీప్రసాద్, రంగస్థల నటులు ఆచంట బాలాజీనాయుడు, కళ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు. అనంతరం పండు క్రియేషన్స్ ఒంగోలు వారి పక్కింటి మొగుడు హస్య నాటిక ప్రదర్శించారు. ఈ నాటికను గోవిందరాజుల నాగేశ్వరరావు రచించగా బి నాగేశ్వరరావు దర్శకత్వం వహించారు. ఇతరుల అవసరాలను అవకాశంగా తీసుకొని ఎదుటివారిని బ్లాక్‌మెయిల్ చెయ్యడం తప్పని బుద్ధిగా ఉండాలని సూచించే నాటిక ప్రధానంగా సాగింది.

'అమరావతి'లో తక్కువ ఖర్చుతో వైద్యం

బ్రోచర్లను విడుదల చేస్తున్న చైతన్య, కీర్తి, కావ్య

ప్రజాశక్తి-తిరువూరు: ఆజాది కా అమృత్ మహోత్సవంలో భాగంగా తక్కువ ఖర్చుతో ప్రత్యేక ప్యాకేజీ కింద నెల రోజుల పాటు వైద్యం అందించనున్నట్లు తిరువూరు అమరావతి వైద్యులు నెక్కలపు చైతన్య, కోలా కీర్తి, కోనేరు కావ్య తెలిపారు. ఆసుపత్రిలో ప్రత్యేక ప్యాకేజీ కింద తక్కువ ఖర్చుతో చేయనున్న ఖరీదైన ఆపరేషన్లకు సంబంధించిన బ్రోచర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరువూరు పరిసర ప్రాంతాలతో పాటు సరిహద్దు తెలంగాణా ప్రాంతాలలోని పేద, మధ్య తరగతి ప్రజలను దృష్టిలో పెట్టుకుని ఎక్కువ వైద్య ఖర్చులతో కూడిన ఆపరేషన్లను ఈ నెల 26 నుండి ఫిబ్రవరి 26 వరకు తక్కువ ఖర్చుతో చేయాలని యాజమాన్యం నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. జనరల్ సర్జరీ లైన అపెండిసైటిస్, ఓపెన్ హెర్నియా, హైడ్రోసిల్, ఫైల్స్, పిస్టులా, థైరాయిడ్, పర్ఫొరేషన్, ల్యాప్ అపెండిక్స్, ల్యాప్ హెర్నియా, ఫ్యామిలీ ప్లానింగ్, అర్థో పెడిక్స్‌కు సంబంధించి అర్థో స్కోపీ, ఫ్రాక్చర్ ట్రీట్మెంట్, తుంటి బాల్ మార్పిడి, చిన్న ఫ్రాక్చర్స్, కండరాల రిపేరు, ఇంప్లాట్ రిమూవల్, స్త్రీ, ప్రసూతికి సం బంధించి నార్మల్ డెలివరీ, సిజేరియన్ ఆపరేషన్, గర్భసంచి ఆపరేషన్, ల్యాప్ హిస్టరెక్టమి, ల్యాప్ ట్యూబెక్టమి, ట్యూమర్ ఆపరేషన్ ఆపరేషన్లతో పాటు మోకాలు, తుంటి కీలు మార్పిడి కూడా తక్కువ ఖర్చుతో చేయనున్నామని, ఈ అవకాశాన్ని రోగులు ఉపయోగించుకోవాలని కోరారు.

జాతీయ బాలికా దినోత్సవం

ప్రజాశక్తి-వత్సవాయి: స్థానిక ప్రజాపరిషత్ కార్యాలయంలో ఐసిడిసి ఆధ్వర్యంలో జాతీయ బాలిక దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ గ్లోరీ మాట్లాడుతూ 18 సంవత్సరాల్లోపు బాలికలకు వివాహాలు చేసినట్లయితే చట్టరీత్యా నేరమన్నారు. బాలికలపై ఎవరైనా లైంగిక వేధింపులకు పాల్పడితే 1098, 100, 1081 నెంబర్లకు ఫిర్యాదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శారద భాగ్యలక్ష్మి పాల్గొన్నారు. **ప్రజాశక్తి-తిరువూరు:** జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా ఐడియాస్ సేవా సంస్థ డైరెక్టర్ సౌర స్థానిక భాష్యం స్కూల్‌లో సోమ వారం విద్యా ర్థులకు బాలల హక్కుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ యాసిన్, సిరికొండ అభి, వెంకట్, ఐడియాస్ సిబ్బంది బషీరా పాల్గొన్నారు. **ప్రజాశక్తి-జగ్గయ్యపేట:** చిల్లకల్లు ఐసిడిఎస్ సిడిపిఓ ఆధ్వర్యంలో స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ గ్లోరి, ఐసిడిఎస్ సూపర్వైజర్లు రజనిజ్వాల, దుర్గాదేవి, జోజికటాక్షం, కుమారి, లక్ష్మీకాంతమ్మ, సుజాత పాల్గొన్నారు.

కొనసాగుతున్న దీక్షలు

ప్రజాశక్తి-వీరులపాడు: వీరులపాడు మండల కేంద్రం మార్పునకు దీక్షలు కొనసాగుతూనే ఉన్నాయి. 39వ రోజు దీక్షను రైతు నాయకులు ఒట్టికొండ పార్థసారథి, కోడూరు పిచ్చేశ్వరరావు, సిపిఐ నాయకులు వట్టికొండ చంద్రమోహన్, రమేషు ప్రారంభించారు. దీక్షలో మేరీ, అద్దంకి కళ్యాణి, అద్దంకి సుజాత, అద్దంకి యశోద, కోట వెంకట రావమ్మ, కంద్రు నాగరత్నం కూర్చున్నారు.

భీమవరం దళితుల భూ సమస్యను పరిష్కరించాలి

ప్రజాశక్తి-నందిగామ: వత్సవాయి మండలంలోని భీమవరం భూ సమస్యను పరిష్కరించాలని, అసైన్డ్ భూముల సాగుదారులకు పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని, రీసర్వే చేసి భూమి అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలని కోరుతూ సోమవారం నందిగామ ఆర్‌డిఓకు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా యన్టీఆర్ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కోట కళ్యాణ్, కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి చనుమోలు సైదులు మాట్లాడుతూ 1974వ సంవత్సరంలో భీమవరం దళిత పేదలకు జగ్గయ్యపేట మండలం చిల్లకల్లు గ్రామ పరిధిలోని 70.28 సెంట్లు భూమిని సర్వే చేసి ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసిందన్నారు. ఈ భూమిని కొందరు భూస్వాములు ఆక్రమించుకోవాలని ప్రయత్నం చేస్తున్నారన్నారు. దళితులపై దౌర్జన్యం చేస్తున్నారని, భూముల హద్దులు మార్చి వేస్తున్నారని, ఎవరి భూమి ఎంతవరకు ఉందో అర్థం కాని పరిస్థితి ఉందని తెలిపారు. 1977 చట్టం ప్రకారం ప్రభుత్వం ఇచ్చిన భూములకు హద్దులు చూపించాలని, భూస్వాముల దౌర్జన్యాలను అరికట్టాలని, దళితులకు రక్షణ కల్పించాలని, భూముల అభివద్ధికి ప్రభుత్వం సహకరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు చిరుమామిళ్ల హనుమంతురావు, వ్యవసాయ కార్మిక సంఘం జగ్గయ్యపేట మండల నాయకులు కోట కృష్ణ, సిఐటియు వత్సవాయి మండల కార్యదర్శి బొడ్డు రాము, భూ పోరాట కమిటీ సభ్యులు సోమ రవి, సుబ్బారావు, విమలమ్మ, మేరీ, పాపారావు సిఐటియు నాయకులు గోపాల్, సయ్యద్ ఖాసిం పాల్గొన్నారు.

నేతాజీ జయంతి వేడుకలు

పూర్వ సైనిక్ సేవా పరిషత్ సభ్యులను సన్మానిస్తున్న పాఠశాల డైరెక్టర్ ఎన్.వి.రావు

ప్రజాశక్తి-వన్‌టౌన్: చిట్టినగర్ కెఎల్‌రావునగర్‌లోని గల రాకేష్ పబ్లిక్ స్కూల్లో సోమవారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ 126వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అఖిల భారతీయ పూర్వ సైనిక సేవా పరిషత్ వారి ఆధ్వర్యంలో కన్వీనర్ కె.కె. నరసింహారావు, విశ్రాంత సుబేదార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమలంఓ హైదరాబాద్‌కు చెందిన జియర్ హాస్పిటల్ నిర్వాహకులు జి.గంగాధర్ గుప్తా, రాకేష్ విద్యాసంస్థల డైరెక్టర్ ఎన్.వి. రావు, సనాతన ధర్మ ఆచరణ సమితి ఫౌండర్ జిఆర్‌కె నాగభూషణం, ఆర్‌ఆర్ ఎంటర్ ప్రైజెస్ అధినేత జి.రిపబ్లిక్ రాణి, ప్రజా వైద్యశాల వైద్యులు శ్రావణకుమార్, న్యాయవాది బాయన హేమంత్ కుమార్, ఓపిడిఎస్ఎస్ చైర్మన్ కనక మహాలక్ష్మి పాల్గొని సుభాష్ చంద్రబోస్ జీవిత విశేషాలను, దేశభక్తిని వివరించారు. ఈ సందర్భంగా వ్యాసరచన పోటీలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. **ప్రజాశక్తి-జగ్గయ్యపేట:** భారతరత్న, స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 126వ జయంతి వేడుకలు సోమవారం విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ మైన్స్ టౌన్‌షిప్‌లోని నేతాజి సుభాష్ చంద్రబోస్ పార్క్‌లో ఘనంగా నిర్వహించారు. ముందుగా నేతాజీ విగ్రహానికి ప్లాంట్ ఇన్చార్జి రాజు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నేతాజీ పార్క్ కమిటీ అధ్యక్షుడు మన్నె శ్రీనివాసరావు, ఏజీఎంలు సర్వేశ్వరరావు, కిరణ్‌కూమార్‌సింగ్, మేనేజర్ శ్రవణ్ కూమార్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మైలవరం:** నేతాజీ సుభాష్ చంద్రబోస్ పోరాట పటిమ ప్రతిఒక్కరికి ఆదర్శమని లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అప్పారావు అన్నారు. సుభాష్ చంద్రబోస్ జయంతిని స్థానిక ఎల్బీఆర్సి కళాశాల జాతీయ సేవా పథకం, స్ఫూర్తి క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. లిఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె.హరినాథ్ రెడ్డి, ఎం.ఉమామహేశ్వర్ రెడ్డి, బి.శ్రీనివాస్‌రెడ్డి, కె.శ్రీదేవి పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : జగనన్న కాలనీలలో ఇళ్ళ నిర్మాణాలు త్వరగా నిర్మించుకునేలా ప్రభుత్వం ఉచిత ఇసుక, సబ్సిడిపై సిమెంట్, ఐరన్ అందిచడంతో పాటు, అదనపు రుణాలను కూడా మంజూరు చేస్తుందని, లబ్దిదారులు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకొని త్వరగా ఇళ్ల నిర్మించుకోవాలని కృష్ణాజిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా సూచించారు. సోమవారం ఆయన మచిలీపట్నం మండలం కరగ్రహారం గ్రామంలో మెగా హౌసింగ్ గ్రౌండింగ్ మేళ ' నవరత్నాలు - పేదలందరికీ ఇళ్లు' కార్యక్రమంలో మచిలీపట్నం ఎమ్మెల్యే పేర్ని వెంకట్రామయ్య (నాని), జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ తో కలిసి 'ఏ' సెక్టార్ లేఅవుట్ వద్ద ఏర్పాటుచేసిన సభాస్థలి వద్ద పలువురు లబ్ధిదారుల హర్షద్వానాల మధ్య రిబ్బన్ కత్తిరించి గృహ నిర్మాణ పనులను లాంఛనంగా ప్రారంభించారు. తొలుత ఆయన లబ్ధిదారుల ప్లాట్ల వద్ద భూమి పూజ నిర్వహించి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ లేఔట్ లో కలియ తిరుగుతూ వివిధ లబ్ధిదారుల నివేశన స్థలాల వద్ద శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా మాట్లాడుతూ, మన రాష్ట్రంలోనే రెండవ అతిపెద్ద లేఔట్ మచిలీపట్నం కరగ్రహారంలో ఉందని అన్నారు. నవరత్నాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదలందరికీ ఇళ్ల నిర్మాణానికి ఎటువంటి షరతుల్లేకుండా రుణాలు మంజూరు

శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

చేయడానికి బ్యాంకులు ముందుకు వచ్చాయన్నారు. వార్డు వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది ఇళ్ల నిర్మాణంపై ప్రత్యేక దష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం ఎమ్మెల్యే పేర్ని నాని, జేసీ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

నూరు శాతం ఫలితాలే లక్ష్యంగా పని చేయాలి : డిఇఒ

ప్రజాశక్తి-కలెక్టరేట్(కృష్ణా) : పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో కృష్ణాజిల్లా ఈ విద్య సవత్సరం నూరు శాతం ఫలితాలు సాధించేందుకు ప్రణాళిక పద్ధతిగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల విద్యాశాఖ అధికారులు కషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి తాహరా సుల్తానా స్పష్టం చేశారు. సోమవారం విద్యాశాఖ సమావేశా హాల్ మచిలీపట్నం డివిజన్లోని పలు మండలాల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మండల విద్యాశాఖ అధికారులతో పదో తరగతి ఫలితాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దష్టి సారించి ఉన్నత స్థానంలో నిలిచేలా కృషి చేయాలన్నారు. పాఠశాలల వారీగా విద్యార్థుల సంఖ్య గ్రెడ్ల వారీగా సమీక్షించారు. ఇప్పటికే

మాట్లాడుతున్న డిఇఒ తాహర సుల్తానా

సమగ్ర సమాచారంతో స్ఫూర్తి స్టడీ మెటీరియల్ ను ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందని గుర్తు చేశారు. కాబట్టి ఫలితాలలో వెనుకబడి ప్రసక్తి లేకుండా అన్ని చర్యలతో ఉన్నత ఫలితాల సాధనకు ప్రతి ఒక్కరు కషి చేయాలని ఆదేశించారు .ఈ సమావేశంలో మచిలీపట్నం డివిజనల్ ఉప విద్యాశాఖ అధికారి యువి సుబ్బారావు, ఆయా మండలాల విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీలకు 'చిట్టూరు' విద్యార్థులు

ప్రజాశక్తి-ఘంటసాల : ఈ నెల 21వ తేదీన విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగిన 66వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా స్థాయి అండర్ 14, అండర్ 17 విభాగాలలో ఘంటసాల మండలం మల్లాయి చిట్టూరు జిల్లా పరిషత్ ఉన్నత పాటశాల విద్యార్థులు గురివిందపల్లి పవన్ కుమార్, చింతల సాయి అభిషేక్, కడవకొల్లు నాగ చైతన్య, గురివిందపల్లి లీలావతి ఫెన్సింగ్ (కత్తి సాము)లో చక్కని క్రీడా నైపుణ్యమును కనబరచి జిల్లా జట్టుకు ఎంపిక అయ్యారని ప్రధానోపాధ్యాయని బి.అనూరాధ తెలిపారు. వీరు కర్నూలు లో ఈ నెల 27వ తేదీ నుండి జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారన్నారు. ఈ విద్యార్థులకు శిక్షణ యిచ్చిన వ్యాయామ ఉపాధ్యాయుడు జి.చంద్ర శేఖర్ నాయుడును, విద్యార్థులను చిట్టూరు

గ్రామ సర్పంచ్ ఆవుల రేవతి - ఆవుల ధర్మవెంకట నరసయ్య, పాటశాల పేరెంట్స్ కమిటీ చైర్పర్సన్ చింతల నాంచారమ్మ అభినందించారు.

స్కూల్ గేమ్స్ పోటీల్లో ప్రతిభ

ప్రజాశక్తి-చల్లపల్లి : శ్రీకాకుళం జిల్లాలో జరిగిన రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ అథ్లెటిక్స్ పోటీల్లో చల్లపల్లి మండలం మంగళాపురం విద్యార్థిని సత్తా చాటింది. అండర్ 17 బాలికల విబాగం హేమర్ త్రో అంశంలో మంగళాపురం జడ్పీ హైస్కూల్ టెన్త్ విద్యార్థిని పరిసే అఖిల కష్ణశ్రీ గోల్డ్ మెడల్ సాధించి జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్ అథ్లెటిక్స్ పోటీకి అర్హత సాధించింది. ఈ సందర్భంగా సోమవారం పాఠశాలలో విద్యార్థిని అఖిల కష్ణ శ్రీని ప్రధానోపాధ్యాయులు డి.వి.ప్రభాకర్, ఉపాధ్యాయులు డి.సురేంద్రబాబు, వ్యాయామ ఉపాద్యాయుడు కోటగిరి ఫణింద్ర అభినందించారు.

సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌పై అవగాహన

ప్రజాశక్తి-చల్లపల్లి

ప్రభుత్వ ఆదేశాల మేరకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధాన్ని ప్రజలు ఖచ్చితంగా అమలు చేయాలని చల్లపల్లి పంచాయతీ ఈవో పడమట సుకుమార్, శానిటరీ ఇన్స్ పెక్టర్ కలతోటి సుధాకర్ ప్రకటించారు. ఈ మేరకు సోమవారం చల్లపల్లి పురవీధుల్లో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో విస్తత ప్రచారం చేశారు. గ్రామ సచివాలయ ఉద్యోగులు, పంచాయతీ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు ప్రతి షాప్ వద్దకు వెళ్లి సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం గురించి వివరించారు.

గన్నవరం సిఐపై వేటు

ప్రజాశక్తిగన్నవరం : గన్నవరం సిఐ సత్యనారాయణ పై వేటు పడింది. ఆయన్ను విఆర్ లోకి పంపుతూ ఉన్నతాధికారులు ఆదేశాలు ఇచ్చారు. గన్నవరం పోలీస్ స్టేషన్ చరిత్రలో వచ్చిన ఐదు నెలలకే వేటుపడిన సీఐ ఇతనే కావడం గమనార్హం. ఇక్కడకు వచ్చిన దగ్గర నుంచి తనదైన శైలిలో హడావిడి చేశారు. స్టేషన్ కు వాస్తు దోషం ఉందంటూ తారు రోడ్డు వైపున గోడలు కట్టించి హడావిడి చేశారు. ఈ పేరుతో కొంతమంది వ్యక్తుల దగ్గర భారీగానే వసూలు చేశారనే విమర్శలున్నాయి. మరోవైపు రాజకీయ నాయకులతో దోస్తీ కట్టి గ్రామాలలో తనకు సమాచారం అందించేలా ప్రైవేట్ సైన్యాన్ని పెట్టుకుని సెటిల్మెంట్ల దందా నడిపారని ఆరోపణలు బలంగా వినిపించాయి. సివిల్ తగాదాలను కేంద్రంగా చేసుకొని బాగా డబ్బు దండుకున్నారని ఆరోపణలు లేకపోలేదు. ఇదిలా ఉండగా పేకాట శిబిరాలను ప్రోత్సహించారనే వాదనతో డి.ఎస్.పి ప్రత్యేక టాస్కోఫ్ర్స్ బందాన్ని పెట్టుకొని శిబిరాలపై దాడులు చేయడం జరిగింది. సీఐ వచ్చిన దగ్గరనుంచి ఉన్నతాధికారిని ఓవర్ లుక్ చేస్తూ వ్యవహారం నడపడం వల్ల కొత్త సమస్యలు తెచ్చిపెట్టింది. డి.ఎస్.పి టాస్క్ ఫోర్స్ బందాన్ని రంగంలో పెట్టి గన్నవరంలో పేకాడుతున్న ఓ ఇంటిపై దాడి చేయించి 4 లక్షల వరకు స్వాధీనం చేసుకున్నారని చెబుతున్న లక్షా 56 వేల రూపాయలు కేసులో పెట్టడం జరిగిందనే వాదన ఉంది. ఈ నేపథ్యంలో పేకాట శిబిరాలను సీఐ ఆర్గనైజ్ చేస్తున్నాడు అంటూ పోలీస్ బాస్ కు ఫిర్యాదులు వెళ్లాయి. ఆ తర్వాత సంక్రాంతి సంబరాల పేరుతో గన్నవరం ప్రాంతంలో విచ్చలవిడిగా అనుమతులు సిఐ ఇచ్చి పెద్ద ఎత్తున సొమ్ము చేసుకున్నాడని పోలీస్ అధికారులు ఉన్నతాధికారి దష్టికి ఫిర్యాదు చేసినట్లుగా వాదన ఉంది. ముస్తాబాద్ గ్రామంలో కోడిపందాల వద్ద కొట్లాడుకున్నా కేసులు కట్టకపోవడాన్ని ఉన్నతాధికారి సీరియస్ గా పరిగణించారని తెలిసింది. ఇదిలా ఉండగా సివిల్ కేసుల్లో తల దూర్చి సెటిల్మెంట్లు చేయడం ద్వారా జేబులు నింపుకున్నాడని ఆరోపణలపైన పోలీస్ బాస్ కు ఫిర్యాదులు వెళ్లినట్లు తెలుస్తోంది. వీటన్నిటికీ తోడు డీఎస్పీకి వ్యతిరేకంగా సీఐ నడవడం వల్ల వేటు పడినట్లుగా మరో వాదన ఉన్నది. గన్నవరం పోలీస్ స్టేషన్ లో రైటర్ దగ్గర నుంచి కానిస్టేబుల్ వరకు ఎవ్వరిని కలపలేని పరిస్థితి వచ్చింది. స్టేషన్కు కేసు పనిమీద వెళ్లిన వారి దగ్గర నుంచి పైనుంచి కింద వరకు దండుకోవడమే పనిగా సాగుతుందని రాజకీయ నాయకులు గగ్గోలు పెడుతున్నారు. సీఐ రైటర్ గా పని చేస్తున్న ఓ కానిస్టేబుల్ దందాతో ఎస్సైలు కూడా తలలు పట్టుకునే పరిస్థితి ఏర్పడిందని అంటున్నారు. దీనికి కారణం సీఐ అతనిని సపోర్ట్ చేయడమే అని పోలీసులు అంటున్నారు. కోర్టు నుంచి ఆర్డర్ తీసుకువచ్చినా వాహనం విడిచిపెట్టకుండా రైటర్ వాహన యజమాని రెండు రోజులపాటు ఇబ్బందులు పెట్టిన తీరు పైన ఫిర్యాదులు వెళ్లాయని తెలుస్తోంది. స్టేషన్లోని సిబ్బందిని కంట్రోల్ లో పెట్టడంలో సీఐ విఫలమయ్యాడని వాదన ఉన్నది. ఏదేమైనా సీఐపై వేటు వేయడం పోలీసులను కలవరపాటుకు గురి చేసింది. పొలిటికల్ సెన్సిటివ్ స్టేషన్‌గా పేరొందిన గన్నవరంలో పనిచేయడం పోలీసు అధికారులకు కత్తి మీద సాములా మారిందనేది మరో సారి రుజువయింది. ఈ స్టేషన్లో రైటర్ టాక్స్ లు, అయ్యవారి పన్నులు లేకుండా ప్రక్షాళన చేయడానికి ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

బాలుడు వైద్యానికి వంశీ సాయం

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరానికి చెందిన కే.మేరీ, కె.వి బాబు కుమారుడు జశ్విక్ (11 నెలల వయసు) ఊపిరితిత్తుల వ్యాధికి గురవగా విజయవాడ క్రేన్ హాస్పిటల్లో చికిత్స

నిమిత్తం చేర్పించారు. వైద్యులు పరీక్షలు చేయగా ఊపిరితిత్తుల సమస్యతో పాటు గుండెకు ఇబ్బంది కలిగించే వైరస్ సోకినట్లుగా గుర్తించారు. ఈ వ్యాధుల నివారణకు ఖరీదైన ఇంజక్షన్లు చేయాలని, 20 రోజులపాటు ఇన్సెంటివ్ కేర్లో ఉంచాలని వైద్యులు చెప్పారు. ఖర్చు లక్షల్లో అవుతుందని చెప్పడంతో, నిరుపేద కుటుంబం కావడం వల్ల సహాయం కోసం ఎమ్మెల్యే వంశీని బాలుడు తల్లి మేరీ అభ్యర్థించగా రూ.50 వేలు ఆర్థిక సహాయం చేశారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ఎంపీపీ అనగాని రవి చేతుల మీదుగా సొమ్మును కుటుంబ సభ్యులకుఅందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల నాయకులు మేచినేని బాబు, కైలే శివకుమార్, నీలం బాలు, గన్నవరం పార్టీ నాయకులు పాగోలు సురేష్, మోదుగుమూడి వెంకటేశ్వరరావు, బీసీ నాయకులు గండికోట సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

సేవ భావం స్ఫూర్తిదాయకం : డిఆర్ఓ

ప్రజాశక్తి-కలెక్ట రేట్ (కృష్ణా) : స్పందన కార్యక్రమంకు దూర ప్రాంతాల నుండి వచ్చే అర్జిదారులకు దాహార్తి తీర్చాలనే ఉద్దే శ్యంతో. సిసి తూము వెంకటేశ్వ

రరావు చేస్తున్న సేవా కార్యక్రమం అభినందనియమని జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు అన్నారు. ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం డి ఆర్ ఓ,వెంకటేశ్వర్లు, ముడా విసి నారాయణ రెడ్డి లు పరిశీలించి వెంకటేశ్వరావు సేవా భావాన్ని అభినందించారు. ఈ సందర్భంగా డి ఆర్ ఓ మాట్లాడుతూ 30 వారాల నుండి ఎటువంటి ఆటంకాలు లేకుండా ప్రతివారం 300 మందికి మజ్జిగ పంపిణీ చేయడం సామాన్య విషయం కాదన్నారు. ఈ కార్యక్రమంలో యం. వి. శ్యాంనాథ్ ,పలువురు కలక్టరేట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లిలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన మతుల కుటుంబ సభ్యులను మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ సోమవారం పరామర్శించారు. చల్లపల్లికి చెందిన కొప్పోలు వెంకట సత్యనారాయణ (పండు), గుడి రాజేష్ ఇళ్లకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతిని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో చల్లపల్లి మండల టీడీపీ అధ్యక్షుడు మోర్ల రాంబాబు, టీడీపీ నేతలు జల్లూరి ప్రసాద్, మోర్ల ప్రసాద్, రావి రాజేశ్వరరావు, షేక్ నభీ ఘోరి, మోర్ల శివ తదితరులు ఉన్నారు. రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మాజీ ఎంపీటీసీ మధిర సక్కుబాయి కుమారుడు మధిర నవీన్ కుమార్ ను కూడా పరామర్శించారు.

తాళంకి పాఠశాల విద్యార్థులకు బహుమతులు

ప్రజాశక్తి-పమిడిముక్కల : విజయవాడలో జరిగిన స్కిప్పింగ్ క్రీడల్లో తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు బహుమతులు గెలుచు కున్నట్లు తాళంకి హైస్కూల్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శారదాకాంత తెలిపారు. బహుమతులు

గెలుచుకున్న విద్యార్థులను సోమవారం పాఠశాలలో అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణిస్తున్నారన్నారు. గెలిచిన విద్యార్థులు త్వరలో బీమవరంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా బహుమతులు సాధించిన విద్యార్థులను పాఠవాల కమిటీ చైర్మన్ కంబపు రాంబాబు, ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.

విమానాశ్రయంలో ఘన స్వాగతం

ప్రజాశక్తి - గన్నవరం : విజయవాడ ఎంబీ విజ్ఞాన కేంద్రంలో జరిగే క్యూబా సంఘీభావం సభలో పాల్గొనేందుకు హైదరాబాదు నుండి విమానంలో చేగువేరా కుమార్తె అలైద గువేరా, మనుమరాలు ఎస్తిఫినా గువేరా సోమవారం ఉదయం 9.30 గంటలకు గన్నవరం చేరుకున్నారు. విమానాశ్రయంలో సిపిఎం, సిపిఐ నేతలు వారికి ఘన స్వాగతం పలికారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, పిడిఎఫ్ ఎంఎల్‌సి కె.ఎస్.లక్ష్మణరావు, బార్ కౌన్సిల్ సభ్యులు, ఐలు రాష్ట్ర అధ్యక్షులు సుంకర రాజేంద్ర ప్రసాద్, సిపిఐ రాష్ట్ర నాయకులు అక్కినేని వనజ, ఓబులేసు, ఆల్ ఇండియా ప్రోగ్రెసివ్ ఫోరం నాయకులు బుడ్డిగ జమిందార్, అక్కినేని చంద్రం తదితరులు వారికి పుష్పగుచ్ఛాలు అందించి ఘన స్వాగతం పలికారు. సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు, జిల్లా నాయకులు కె.వెంకటేశ్వరరావు, మండల కార్యదర్శి ఎం.ఆంజనేయులు, నాయకులు జయమ్మ, బి.మరియదాసు, సిపిఐ గన్నవరం సమితి కార్యదర్శి పెద్ది వాసుదేవరావు, నాయకులు ముక్కామల ఉమామహేశ్వరరావు, కాట్రగడ్డ రామచంద్ర జోషి, కె.విజయరావు, ఎస్‌ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రవీణ్, రిటైర్డ్ అధ్యాపకులు మద్దుకూరి విజయకుమార్, డాక్టర్ వి.స్వర్ణ కుమారి తదితరులు స్వాగతం పలికారు. అమెరికన్ సామ్రాజ్యవాదం నశించాలని నినాదాలు చేస్తూ రెడ్ సెల్యూట్ చెప్పారు. గన్నవరం మండలం కేసరపల్లికి చెందిన వికెఆర్ కళాశాల విద్యార్థినులు పెద్ద సంఖ్యలో చేరుకుని వారిని చూసేందుకు ఆసక్తి కనబరిచారు. చే గువేరా కుమార్తెకు కరచాలనం చేశారు. చే గువేరా కుమార్తె, మనుమరాలితోపాటు సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఆర్.అరుణ్‌కుమార్ ఉన్నారు. అనంతరం వారు రోడ్డు మార్గంలో విజయవాడ వెళ్లారు.

లోకేష్ పాదయాత్రను అడ్డుకుంటే తీవ్ర పరిణామాలు

టిడిపి జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు కష్ణారెడ్డి

ప్రజాశక్తి - ఎ.కొండూరు : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ముఖ్యమంత్రి తనయుడైన నారా లోకేష్ తలపెట్టిన యువగళం పాదయాత్రను అడ్డుకోవాలని చూస్తే జగన్ ప్రభుత్వం తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందని టిడిపి జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు, ఏ కొండూరు మండల పార్టీ అధ్యక్షుడు అయినా గడ్డి కష్ణారెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సోమవారం ఏ కొండూరులోనారాలోకేష్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి టిడిపి నాయకులు కార్యకర్తలు సమక్షంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చీకటి జీఓలను తీసుకువచ్చి లోకేష్ పాదయాత్రను అడ్డుకోవాలని చూస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి వాసం మునియా, మండల ప్రధాన కార్యదర్శి వనపర్ల డేవిడ్ రాజు, తిరువూరు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు పిట్టా చైతన్య, ఏ కొండూరు మండల అధ్యక్షుడు సాధన నరసింహ యాదవ్, బిసీ సెల్ నాయకులు బెజవాడ శంకర్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు భరోతు పిక్లనాయక్, పోలిశెట్టిపాడు సర్పంచ్ బి.చిట్టిబాబు పాల్గొన్నారు.

దెబ్బతిన్న ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

ధరకు మిల్లర్లు కొనుగోలు చేయకపోతే సంబంధిత మిల్లు యజమానులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిబంధనలను సడలించి రంగుమారిన, 25 శాతం వరకు పాయ వచ్చిన ధాన్యాన్ని పూర్తి మద్దతు ధరకు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కె.శివ నాగేంద్రం, శీలం నారాయణ రావు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఆర్.రామాంజనేయ ప్రసాద్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం.రాజేష్, జిల్లా నాయకులు ఆర్.రఘు ప్రసంగించారు.

తహశీల్దారుకు సమస్యలపై వినతి

అనంతరం తహశీల్దారు సిహెచ్.వీరాంజనేయ ప్రసాద్‌ను కలిసి ధాన్యం విక్రయానికి రైతులు పడుతున్న ఇబ్బదులు, మిల్లర్ల మాయాజాలంతో రైతులు నష్టపోతున్న విధానాన్ని, ఆర్‌బికెల్లో ఎదురవుతున్న ఇక్కట్లను రైతులతో కలిసి ఆయా సంఘాల నేతలు వివరించారు. తమవెంట తెచ్చిన ధాన్యం శాంపిళ్లను తహశీల్దారుకు చూపించి ధరను నిర్ధారించాలని కోరారు. పెదముత్తేవి, చినముత్తేవి, వేములవాడ, కోసూరు తదితర ప్రాంతాల్లోని ఆర్‌బికెల్లో జరుగుతున్న వ్యవహారాలను ఆయా గ్రామాల రైతులు స్వయంగా తహశీల్దారు దష్టికి తీసుకెళ్లారు. ఆర్‌బికెల్లో నెలకొన్న పరిస్థితులను చక్కదిద్దాలని విజ్ఞప్తిచేశారు. అన్ని ఆర్‌బికెలతోపాటు తహశీల్దారు కార్యాలయంలోనూ నూక, పాయ శాతాన్ని తెలిపే మినీ కిట్లను ఏర్పాటు చేసి రైతు నష్టపోకుండా చూచాలని నాయకులు కోరారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే తరలించేందుకు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా సంఘాల నేతల సమక్షంలో రైతుల సమస్యలపై తహశీల్దారుకు వినతిపత్రం అందజేశారు. తహశీల్దారు స్పందిస్తూ పక్క మండలాల్లోనే మిల్లులపై ఆధారపడాల్సి వస్తోందని, దీనికి పరిష్కరంగా ఉన్నతాధికారుల అనుమతితో ఉభయ గోదావరి జిల్లాల మిల్లర్లకు ధాన్యం తరలించేందుకు ఆఫ్‌లైన్ విధానం అమలుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. ప్రతి రోజూ ఒక ఆర్‌బికెను పరిశీలిస్తానని, రైతులకు న్యాయం జరిగేలా చూస్తానని అన్నారు. వినతిపత్రంలోని అంశాలను, ఆయా సంఘాల నేతలు ప్రస్తావించిన అంశాలను తదుపరి చర్యల నిమిత్తం ఉన్నతాధికారులకు నివేదిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం రైతులతో కలిసి నేతలు నినాదాలు చేస్తూ బస్టాండ్ వరకు ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో ఎపి కౌలు రైతు సంఘం మండల నాయకులు మద్దుల బసవయ్య, సంసోను, ఐద్వా జిల్లా అధ్యక్షులు చేబ్రోలు బసవపూర్ణ, రైతులు కె.సూర్యనారాయణ, డి.శ్రీనివాసరావు, పరిసే బసవయ్య, సిహెచ్.గాంధీ, కె.కష్ణమూర్తి, వడ్డిసూర్య నారాయణ, సిహెచ్.ఎం.వి.ప్రసాద్, మండవ పిచ్చేశ్వరరావు, వి.వెంకటేశ్వరరావు, అర్. భోగేశ్వరరావు, కొనకళ్ల రాంబాబు, బత్తిన రామచంద్రరావు, ఎ.రఘుపతి రావు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తూ మత్స్యకారుడు మృతి

పెనమలూరు : చేపలవేట సాగిస్తూ కృష్ణానదిలో మునిగి ప్రమాదవశాత్తూ మృత్స్యకారుడు మృతిచెందాడు. విజయవాడ పడమటకు చెందిన మైలా వెంకటేశ్వరరావు(54) సోమవారం పెనమలూరు మండలం పెదపులిపాక వద్ద వేటకు వెళ్లాడు. ఈ క్రమంలో కృష్ణానదిలో మునిగి మృతిచెందాడు. పక్కనే వేట సాగిస్తున్న తోటి మత్స్యకారులు వెంకటేశ్వరరావు మునిగిపోయిన ప్రాంతానికి చేరుకుని అతన్ని బయటకు తీశారు. పడమట లంక ప్రజా మత్స్యకార సహకార సొసైటీ అధ్యక్షులు ఎన్.కాళికారావు సంతాపం ప్రకటించారు. జిల్లా సొసైటీ తరుపున ప్రభుత్వం నుండి రావాల్సిన సదుపాయాలను ఇప్పించే ఏర్పాటు చేస్తామని తెలిపారు.

NOTICE
(U/Or.R.21, Rule 54 (1A) of CPC)
IN THE COURT OF THE XVI ADDL. DISTRICT JUDGE- NANDIGAMA.
E.P.No.324/2021, in A.O.P.No.268/2019

BETWEEN:
Shri Ram City Union Finance Co., Ltd, Kodada Branch ...DHR.
And
Waheed Mohammad and others ...JDRS.

To
1.Waheed Mohammad, S/o. Ismaiah, Wajeed Star & Cable Net Work, Dr No. 4-159/7, Rosamma gari Street, Kodada Town & Mandal

Where as you have failed to satisfy a decree passed against you on 14.3.2020 in A.O.P.No.268/2019 in favour of DHR for Rs.13,84,655/-. It is order that you the said JDR No.1-Waheed Mohammad and you are hereby prohibited and restrain until the further order of the Court from transferring or changing the property specified in the schedule here under annexed by sale, gift or otherwise and that persons and that they are hereby prohibited from receiving the same by purchase, gift or otherwise. It is also ordered that you should attend Court on the 20th Day of February, 2023. Totake notice of the date fix for setting terms of the Proclamation of sale.
Hearing Dt.20.2.2023

SCHEDULE

KrishnaDisrict, Jaggayyapeta Revenue village, Jaggapet village, the house No.11-51(1), present house No.11-51/A (Assessment No.5965), Present Assessment No.1069007375, Sq. No.275/1A, admeasuring 57 sq. yards, 3 Feet 3 Inches, equilent to 48.04 Sq. mtrs, with 644 sq. fts, RCC roofing with all amenities of 57 feet compound wall, Kousali Bazar, western side situated and bounded by:East:11 Ft Raja Veedhi, West:16 Ft Abdul Sattar House,North:37 Ft 6 inches Abdul Sathar Land, South:39Ft Mohammad Mazeed using way

Nandigama, **T.V.V.S.SARMA,**
Dt:22.1.2023 **ADVOCATE, NANDIGAMA**

IN THE COURT OF PRINCIPAL DISTRICT JUDGE AT SURYAPET
OP.No- 27/2022

K. Aruna and others ... Petitioners
and
R1. U.kiran Teja, S/o. Ramana, age 23 years
R2. G. BhaskarRao, S/o. J M.Murali
both are R/o Davajigudem,(v) of Gannavaram (m) ...Respondents

NOTICE

Please take notice in above op. The case posted on 30-01-2023 for yours appear-ance. So yours appear in person on through council on 30-01-2023 at 10.30 am before honorble court in case of yours absence true. Matter will be decided as exparte.
(Published as for order by honorble court)

A.Yallayya ,
Advocate,
Suryapet

23.1.2023.

మహారాజశ్రీ నందిగామ 16వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
E.P.No.509/2019, A.O.P.No.820/2020

BETWEEN:
శ్రీరాం ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ కంపెనీ, విశాఖపట్నం ...DHR.
And
కె.వెంకటరాజు ప్రాజెక్ట్స్ వగయిరాలు ...JDR.
To
కె.వెంకటరాజు ప్రాజెక్ట్స్,తరపున తోటకూర కిరణ్ కుమార్, తండ్రి పూర్ణచంద్రరావు, ఇంటి నం.402, వసంతనగర్ కాలనీ, పోరంకి, విజయవాడ, 1వJDR

యీ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్థి పైన తెలిపిన జె.డి.ఆర్.కు సర్వ హక్కు భుక్తములు కలిగియున్న ఈ క్రింద ఉదహరించిన షెడ్యూలు దాఖలా ఆస్థిని పై కోర్టు వారి ఎదుట ది.16.2.2023వ తేదీన ఉదయం 10.30 గం॥లకు బహిరంగ వేలము వేయబడును. వేలంలో పాల్గొన దలచినవారు స్వయముగా పై కోర్టు వారి ఎదుట ది.16.2.2023వ తేదీన ఉదయం 10.30 గం॥లకు పాల్గొని వేలం పాడు కొనవలెను.

షెడ్యూలు

1వ అయిటం:- NTR జిల్లా, కంచికర్ల సబ్ రిజిష్ట్రీ యిలాకా, కంచికర్ల మండలం, పరిటాల తాలుకు, ఆర్.యస్.నం.427/1 దాఖలా య.8.30 సెం॥ల మింజుమలే య.2.00 సెం॥ల లో య.1.00 సెంట్లకు హద్దులు. తూర్పు :చాగంటిపాటి వెంకటనారాయణ గారి భూమి, దక్షిణం:శీలం వీరరాఘవులు గారి భూమి, పడమర : ఉప్పులూరి కోటేశ్వరరావు వగైరాల భూమి, ఉత్తరం : చెరుకూరి మురళీమోహన్ గారి భూమి
2వ అయిటం:- NTR జిల్లా, కంచికర్ల సబ్ రిజిష్ట్రీ యిలాకా, కంచికర్ల మండలం, పరిటాల తాలుకు, ఆర్.యస్.నం.429/1 దాఖలా య.11.35 సెం॥ల మింజుమలే య.2.75 సెంట్లకు హద్దులు.తూర్పు : కోగంటి కోటేశ్వరరావు గారి భూమి, దక్షిణం : చాగంటిపాటి వెంకటనారాయణ గారి భూమి, పడమర : పంట కాలువ, ఉత్తరం : పంట కాలువ
డి.హెచ్.ఆర్. కిమ్మత్తు -రూ.65,00,000/-

Nandigama, **T.V.V.S.SARMA,**
Dt:20.1.2023 **ADVOCATE, NANDIGAMA**

మహారాజశ్రీ భీమవరం సీనియర్ సివిలు జడ్జి వారి కోర్టులో
I.A. No. 970/2019 in
O.S. No. 17/2017

పిటీషనరు/వాది:
వాగిచర్ల నాగేశ్వరి దేవి
రెస్పాండెంట్లు/ ప్రతివాదులు:
జూటూరి వెంకటేశ్వర్లు, వగైరా

To:
3వ రెస్పాండెంటు:
జూటూరి రఘుకుమార్, S/o. చిన బాలయ్య
5వ రెస్పాండెంటు:
నల్లాంచక్రవర్తుల శ్రీమయి, D/o. రఘుబాబు
3, 5 రెస్పాండెంట్లు:
R/o. D.No. 13-36, కాశీ విశ్వేశ్వరస్వామి గుడి ఎదురుగ, బ్రాహ్మణ బజారు, జగ్గయ్యపేట, కృష్ణా జిల్లా.

పై నెంబరు పిటీషను గ్రంథంలో మీ వుభయులకు కోర్టు ద్వారాను, పోస్టు ద్వారాను ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ ఉద్దేశ్యపూర్వకముగా త్రిప్పి పంపుచున్నారు. కావున పై కోర్టు వారి ఎదుట **ది. 08-2-2023వ తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు వుభయులు స్వయంగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల మీ పరోక్షమందు తీర్మానించడమగును.

MARRI SAMBA SIVA
భీమవరం Advocate, Bhimavaram
23-1-23 Cell: 9440188166

మహారాజశ్రీ భీమవరం సీనియర్ సివిలు జడ్జి వారి కోర్టులో
I.A. No. 971/2019 in
F.D.I.A. No. 970/2019 in
O.S. No. 17/2017

పిటీషనరు/వాది: వాగిచర్ల నాగేశ్వరి దేవి
రెస్పాండెంట్లు/ ప్రతివాదులు:
జూటూరి వెంకటేశ్వర్లు, వగైరా

To:
3వ రెస్పాండెంటు:
జూటూరి రఘుకుమార్, S/o. చిన బాలయ్య
5వ రెస్పాండెంటు:
నల్లాంచక్రవర్తుల శ్రీమయి, D/o. రఘుబాబు
3, 5 రెస్పాండెంట్లు:
R/o. D.No. 13-36, కాశీ విశ్వేశ్వరస్వామి గుడి ఎదురుగ, బ్రాహ్మణ బజారు, జగ్గయ్యపేట, కృష్ణా జిల్లా.

పై నెంబరు పిటీషను గ్రంథంలో మీ వుభయులకు కోర్టు ద్వారాను, పోస్టు ద్వారాను ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ ఉద్దేశ్యపూర్వకముగా త్రిప్పి పంపుచున్నారు. కావున పై కోర్టు వారి ఎదుట **ది. 08-2-2023వ తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు వుభయులు స్వయంగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల మీ పరోక్షమందు తీర్మానించడమగును.

MARRI SAMBA SIVA
భీమవరం Advocate, Bhimavaram
23-1-23 Cell: 9440188166

మహారాజశ్రీ నందిగామ 16వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
E.P.No.511/2020, A.O.P.No.66/2015

BETWEEN:
శ్రీరాం సిటీయూనియన్ ఫైనాన్స్ కంపెనీ, గుడివాడ ..DHR.
And
బి.శబరీనాద్ వగయిరాలు ...JDR.
To
బి.వెంకటేశ్వరరావు, తండ్రి కొండలరావు, ఇంటి నం.4-6/1, కంచికచర్ల, 2వ JDR

యీ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్థి పైన తెలిపిన జె.డి.ఆర్.కు సర్వ హక్కుభుక్తములు కలిగియున్న ఈ క్రింద ఉదహరించిన షెడ్యూలు దాఖలా ఆస్థిని పై కోర్టు వారి ఎదుట ది.3.2.2023వ తేదీన ఉదయం 10.30 గం॥లకు బహిరంగ వేలము వేయబడును. వేలంలో పాల్గొన దలచినవారు స్వయముగా పై కోర్టు వారి ఎదుట ది.3.2.2023వ తేదీన ఉదయం 10.30 గం॥లకు పాల్గొని వేలం పాడు కొనవలెను.

షెడ్యూలు

NTR జిల్లా, కంచికర్ల సబ్ రిజిష్ట్రీ యిలాకా, కంచికర్ల మండలం, కంచికర్ల తాలుకు, ఆర్.యస్.నం. 498/1ఎ దాఖలా యింటి నంయ2-13 సమీపంలో గల 290.4 చ॥ గ॥లు స్థలం హద్దులు. తూర్పు: కాలువ మరియు కుర్రా యేసుబాబు గారి స్థలం,దక్షిణం : రోడ్డు, పడమర : కుర్రా బాబు గారి స్థలం, ఉత్తరం : గద్దె నరసింహారావు గారి స్థలం.
డి.హెచ్.ఆర్. కిమ్మత్తు -రూ.7,00,000/-

Nandigama, **T.V.V.S.SARMA,**
Dt:18.1.2023 **ADVOCATE, NANDIGAMA**

మహారాజశ్రీ నందిగామ 16వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
E.P.No.488/2016, A.O.P.No.212/2012

BETWEEN:
శ్రీరాం ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ కంపెనీ, విశాఖపట్నం ...DHR
And
శ్రీవెంకటేశ్వర ట్రాన్స్‌పోర్టు కంపెనీ వగైరాలు ...JDR
To
తోటకూర కిరణ్ కుమార్, తండ్రి పూర్ణచంద్రరావు, ఇంటి నం.402, వసంతనగర్ కాలనీ, పోరంకి, విజయవాడ, 2వ JDR

యీ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్థి పైన తెలిపిన జె.డి.ఆర్.కు సర్వ హక్కుభుక్తములు కలిగియున్న ఈ క్రింద ఉదహరించిన షెడ్యూలు దాఖలా ఆస్థిని పై కోర్టు వారి ఎదుట ది.3.2.2023వ తేదీన ఉదయం 10.30 గం॥లకు బహిరంగ వేలము వేయబడును. వేలంలో పాల్గొన దలచినవారు స్వయముగా పై కోర్టు వారి ఎదుట ది.3.2.2023వ తేదీన ఉదయం 10.30 గం॥లకు పాల్గొని వేలం పాడు కొనవలెను.

షెడ్యూలు

1వ అయిటం:- NTR జిల్లా, కంచికర్ల సబ్ రిజిష్ట్రీ యిలాకా, కంచికర్ల మండలం, పరిటాల తాలుకు, ఆర్.యస్.నం.409/3 దాఖలా య.1.42 సెం॥ల మింజుమలే య.0.92 సెంట్లకు హద్దులు. తూర్పు : కె.పుల్లయ్య వగైరాల భూమి, దక్షిణం : రోడ్డు, పడమర : తోటకూర కిషోర్ కుమార్ గారి భూమి, ఉత్తరం : మురుగు కాలువ
డి.హెచ్.ఆర్. కిమ్మత్తు -రూ.20,00,000/-

Nandigama, **T.V.V.S.SARMA,**
Dt: 18.1.2023 **ADVOCATE NANDIGAMA**

మహారాజశ్రీ నందిగామ 16వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
E.P.No.1123/2019, A.O.P.No.54/2018

BETWEEN:
సుందరం ఫైనాన్స్ లిమిటెడ్, విజయవాడ ...DHR
And
నల్లాని ప్రభాకర రావు వగైరాలు ...JDR
To
నల్లాని ప్రభాకరరావు, తండ్రి శ్రీనివాస రావు, ఇంటి నం.5142, పంచాయతీ ఆఫీసు వద్ద, శివాలయం గుడి, ముప్పాళ్ళ 1వ JDR

యీ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్థి పైన తెలిపిన జె.డి.ఆర్.కు సర్వ హక్కుభుక్తములు కలిగియున్న ఈ క్రింద ఉదహరించిన షెడ్యూలు దాఖలా ఆస్థిని పై కోర్టు వారి ఎదుట ది.21.2.2023 వ తేదీన ఉదయం 10.30 గం॥లకు బహిరంగ వేలము వేయబడును. వేలంలో పాల్గొన దలచినవారు స్వయముగా పై కోర్టు వారి ఎదుట ది.21.2.2023వ తేదీన ఉదయం 10.30 గం॥లకు పాల్గొని వేలం పాడు కొనవలెను.

షెడ్యూలు

1వ అయిటం:- NTR జిల్లా, నందిగామ సబ్ రిజిష్ట్రీ యిలాకా, చందర్లపాడు మండలం, తుర్లపాడు తాలుకు, ఆర్.యస్.నం.6/1బి దాఖలా య.2.00 సెంట్లకు హద్దులు. తూర్పు : నల్లాని సాయిబాబు గారి భూమి దక్షిణం : గోగినేని ఉషారిణి గారి భూమి పడమర : నల్లాని పెద వెంకటేశ్వర్లు గారి భూమి, ఉత్తరం : డొంక
డి.హెచ్.ఆర్. కిమ్మత్తు -రూ.3,00,000/-

Nandigama, **T.V.V.S.SARMA,**
Dt: 22.1.2023 **ADVOCATE NANDIGAMA**

మాట్లాడుతున్న సురేంద్రనాథ్ బెనర్జీ

రైతు ట్రాక్టర్ ర్యాలీ విజయవంతం చేయాలని పిలుపు

ప్రజాశక్తి-చల్లపల్లి : కేంద్ర ప్రభుత్వం తెచ్చిన మూడు నల్ల చట్టాలు వెంటనే రద్దు చేయాలని, విద్యుత్ చట్ట సవరణ బిల్లు ఉపసంహరించుకోవాలని అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం చల్లపల్లి చండ్ర రాజేశ్వరరావు విజ్ఞాన కేంద్రంలో సిపిఎం, సిపిఐ ,టిడిపి ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం జరిగింది. ఈనెల 26న మచిలీపట్నంలో చేపట్టిన రైతు ట్రాక్టర్ ర్యాలీ విజయవంతం చేయాలని అఖిలపక్ష నాయకులు పిలుపునిచ్చారు. రైతులకు తీవ్ర ద్రోహం చేస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీసి, పిడికిలి బిగించి పోరాటం చేయాలని నాయకులు కోరారు. సిపిఐ రైతు సంఘం జిల్లా నాయకులు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యద్దనపూడి మధు, టీడీపీ జిల్లా రైతు నాయకులు యార్లగడ్డ శ్రీనివాసరావు, చల్లపల్లి వైస్ ఎంపీపీ, టీడీపీ మండల అధ్యక్షులు మోర్ల రాంబాబు, తెలుగు రైతు అవనిగడ్డ నియోజకవర్గ అధ్యక్షులు బావిరెడ్ వెంకటేశ్వరరావు , వేమూరి రత్నగిరి, మాలెంపాటి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

సచివాలయాల కన్వీనర్‌గా నజీర్ బాషా నియామకం

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ మండల సచివాలయాల కన్వీనర్ గా మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ భాషను నియమించారు. ఈ సందర్భంగా నజీర్ భాష విలేకరులతో మాట్లాడుతూ కన్వీనర్గా తన ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యే రమేష్ బాబుకు, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం ఇంచార్జ్ కడవకొల్లు నరసింహారావుకు ధన్యవాదాలు తెలిపారు. మండల వైసీపీ నాయకులు కార్యకర్తలకు అభిమానులకు తోటి సచివాలయం కన్వీనర్లు కూడా అందుబాటులో ఉంటూ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని నజీర్ భాష చెప్పారు.

స్పందన అర్జీలను పరిష్కరించాలి : డిఆర్ఒ

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : స్పందన అర్జీదారుల సమస్యలను సకాలంలో పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వర్లు అధికారులను కోరారు. సోమవారం స్పందన సమావేశ మందిరంలో ఆయన ముడా వీసీ శివ నారాయణ రెడ్డితో కలిసి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. మొత్తం 89 స్పందన అర్జీలు వచ్చినట్లు నిర్వాహకులు తెలిపారు.అనంతరం డిఆర్ఓ మాట్లాడుతూ తమ సమస్యల పరిష్కారం కోరుతూ సమర్పించిన అర్జీదారులకు నిర్ణీత సమయానికి నాణ్యమైన పరిష్కారం అందించే విధంగా ఆయా శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ ఉపసంచాలకులు కె సరస్వతి, బిసి సంక్షేమ శాఖ అధికారి సి హెచ్ లక్ష్మీ దుర్గ, డిఆర్డిఏ పిడి పిఎస్ఆర్ ప్రసాద్ , సివిల్ సప్లైస్ డి ఎం డాక్టర్ ఏ శ్రీధర్, విభిన్న ప్రతిభావంతులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి బి రామ్ కుమార్, సర్వే ఏడి ఎస్ రాజగోపాల్,జిల్లా విద్యాశాఖాధికారి తాహెర సుల్తానా, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వి. పార్వతి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న అధికారులు

'తుపాకులగూడెం' సినిమా బృందం సందడి

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం వికెఆర్ కళాశాలలో సోమవారం 'తుపాకులగూడెం' సినిమా బృందం సందడి చేసింది. ఫిబ్రవరి మూడవ తేదీన రిలీజ్ అవుతున్న తుపాకులగూడెం సినిమా ప్రమోషన్ కార్యక్రమంలో భాగంగా బందం కళాశాలకు విచ్చేసింది. విద్యార్థులతో కాసేపు సందడిగా గడిపింది. ఈ సందర్భంగా సినిమాలోని హీరోలు ప్రవీణ్‌రెడ్డి, శ్రీకాంత్ రాథోడ్, హీరోయిన్ జయశ్రీ మకాన మాట్లాడుతూ ఉన్నత చదువులు చదువుకుని ఉద్యోగాల్లో స్థిరపడిన తాము కళల యందు ఉన్న ఆసక్తితో తమలోని ప్రతిభను వెలికి తీసి అత్యద్భుతంగా ఈ సినిమా నిర్మించామని వివరించారు. సినిమా చూసినంత సేపు ఎంతో థ్రిల్లింగ్ గా ఉంటుందని తెలిపారు. కొత్త నటీనటులు 40 మంది ఇందులో పాత్రధారులుగా పనిచేశారని తెలిపారు. సినిమాకు సంగీతం మణిశర్మ చేయడం విశేషం అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డి.శ్రీనివాసరావు, అధ్యాపకులు నవీన్, విజయ భాస్కర్, ఆర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ట్రాఫిక్ సమస్యతో తీవ్ర ఇబ్బందులు

ప్రజాశక్తి-చల్లపల్లి

చల్లపల్లి ప్రధాన సెంటర్లో ట్రాఫిక్ సమస్యతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధిక లోడుతోబున్నక టిప్పర్లు భారీ వాహనాలు వేగంగా రావడంతో ట్రాఫిక్ సమస్య తలెత్తుతుంది. ట్రాఫిక్ సమస్యను పట్టించుకునే వారు కరువయ్యారు. టిప్పర్లు భీకరమైన హారన్ శబ్దాలతో, అతి వేగంగా రాకపోకలు సాగిస్తుండటంతో బైక్ ప్రయాణం చేసే వాహనదారులు, సైకిలిస్టులు, ప్రధాని రహదారిలో ప్రయాణం చేసేందుకు మహిళలు, వద్ధులు విద్యార్థులు, భయభ్రాంతులకు గురవుతున్నారు. పట్టించుకోవాల్సిన అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించటం పట్ల పలువురు వాహన దారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకొని చల్లపల్లిలో ట్రాఫిక్ సమస్యను పరిష్కారం చేయాలని వాహనదారులు కోరుకుంటున్నారు.

ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్ కొనసాగించడంపై కెవిపిఎస్ హర్షం

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌ను కొనసాగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్సు తెస్తున్నట్లు విడుదల చేసిన జీవో 7 పై కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం కృష్ణా జిల్లా కమిటీ సిహెచ్ రాజేష్, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సిహెచ్ రాజేష్,గోపాల్ లు సోమవారం ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. దీని కొనసాగింపు కోసం రాష్ట్ర కమిటీ ముఖ్యమంత్రి , మంత్రులు , అధికారులకు ఉత్తరాలు రాయడం, ప్రత్యక్షంగా కలిసి విన్నవించడమే కాకుండా అనేక దళిత, గిరిజన , ప్రజాసంఘాలు కలుపుకుని ఉద్యమాలు, ఆందోళనలు చేసిన ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ ఇవ్వడం హర్షించ దగ్గవిషయమన్నారు.అయితే ఈ ఆర్డినెన్సును అసెంబ్లీలో చట్ట రూపంలో తీసుకురావాలన్నారు. ఆ సమయంలో పాత చట్టంలో ఉన్న లోపాలను సరిదిద్దాలని డిమాండ్ చేశారు. ముందు సంవత్సరం కేటాయించిన నిధులు ఖర్చు కాకుండా మిగిలిపోయిన వాటిని ఆ తదుపరి సంవత్సరం నిధులలో కలిపే విధంగా చట్ట సవరణ చేయాలని డిమాండ్ చేశారు.

రెడ్డయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మంత్రి బొత్స

నిబద్ధత గల నేత కెపి రెడ్డయ్య : మంత్రి బొత్స

ప్రజాశక్తి-మొవ్వ : నిబద్ధత కలిగిన ప్రజానాయకుడు మాజీ ఎంపి,బహుజన నేత కెపి రెడ్డయ్య అని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. సోమవారం స్థానిక శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్‌తో కలిసి మొవ్వ మండలం కారకంపాడు గ్రామంలోని దివంగత నేత కెపి రెడ్డయ్య స్వగృహంలో ఆయన కుమారులు పెనమలూరు ఎంఎల్‌ఏ పార్థసారథి, కె.వి.వి.సుబ్బారావు, కృష్ణకాంత్‌లను పరామర్శించారు. ఈ సందర్భంగా దివంగత నేత కెపి రెడ్డయ్యతో తన అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు.

సమస్యలు పరిష్కరించాలని సిఐటియు వినతి

ప్రజాశక్తి-పెదపారుపూడి : జగనన్న గోరుముద్ద పేరుతో ఇస్తున్న మెనూ చార్జీలతో సంబంధం లేకుండా రోజుకు ఐటెంతో ప్రభుత్వం మెనూ తయారు చేసి మధ్యాహ్నం భోజనం కార్మికులపై పెనుభారం మోపుతోందని సిఐటియు పామర్రు కార్యదర్శి ఓ గంగాధర్ ప్రసాద్ అన్నారు. సోమవారం మండల విద్యాశాఖ కార్యాలయం వద్ద నిరాదాలు చేసిన తర్వాత ఎంఈఓ శ్రీనివాస్ ఇనత్తా పత్రాన్ని అందజేశారు. అనంతరం గంగాధర ప్రసాద్ మాట్లాడుతూ మెనూ తయారు చేసి మధ్యాహ్నం భోజన కార్మికులపై పెనుభారం మోపుతుందని, నూతన విద్యా విధానం అమలు తరువాత విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందనీ, కానీ దీనికి తగినట్టుగా చార్జీలు పెంచలేదన్నారు. ఒకపక్క పెనుభారంతో మరోపక్క ధరల భారంతో కార్మికులు పథకాన్ని నిర్వహించటం కష్టంగా ఉందన్నారు. ప్రభుత్వం వెంటనే పెరిగిన ధరలకు అనుగుణంగా మెనూ చార్జీ పెంచాలని, ఎంతో కాలంగా పెండింగ్ లో ఉన్న డిమాండ్స్ పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి ఉప్పులపాటి అనూష, బి వెంకటరమణ, టీ సమాధానం, కే భాగ్యం, ఎం ధనలక్ష్మి, ఎం జ్యోతి, విజయలక్ష్మి పాల్గొన్నారు.

లోకేష్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-కలెక్టరేట్(కృష్ణా) : నారా లోకేష్ జన్మదిన వేడుకలు కృష్ణాజిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. పలుచోట్ల టిడిపి కార్యాలయాల్లో కేక్ కట్ శారు. మాజీమంత్రి కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో మచిలీపట్నం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపి, టిడిపి జిల్లా అధ్యక్షులు కొనకళ్ల నారాయణ రావు, ప్రధాన కార్యనిర్వాహక కార్యదర్శి కొనకళ్ల జగన్నాధరావు (బుల్లయ్య) సీనియర్ నాయకులు గొర్రెపాటి గోపీచంద్, పార్టీ అధ్యక్షులు కుంచే నాని పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు** : స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జన్మదిన కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలం లోని వివిధ గ్రామాల టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మోపిదేవి** : మోపిదేవి మండల టిడిపి కార్యాలయం నారా లోకేష్ జన్మదిన దినోత్సవ ఘనంగా నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షులు నడకుదిటి జనార్దన్ రావు కేకును కట్ చేసి కార్యకర్తలకు పంచారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మురళి, జయలక్ష్మి, తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి రావి రత్నగిరి, సర్పంచ్ పోలిమెట్ల ఏసుబాబు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-చల్లపల్లి** : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా ఈనెల 27వ తేదీ నుంచీ లోకేష్ తలపెట్టిన పాదయాత్ర విజయవంతం కావాలని కోరుతూ చల్లపల్లి మండల టీడీపీ నేతలు సోమవారం చల్లపల్లి శివాలయంలో ప్రత్యేక పూజలు సోమవారం చేసిన అనంతరం కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చల్లపల్లి మండల టీడీపీ అధ్యక్ష కార్యదర్శులు మోర్ల రాంబాబు, యార్లగడ్డ శ్రీనివాసరావు, ఎంపీపీ కోట విజయ రాధిక, ఎంపీటీసీలు మాలెంపాటి శ్రీనివాసరావు, పైడిపాముల స్వప్న పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్** : మచిలీపట్నం మండలం సుల్తానగర్ గ్రామంలో అభయాంజనేయ స్వామి గుడి వద్ద ప్రత్యేక పూజలు చేసి కేక్ కట్ చేశారు.అలాగే ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి నారాయణపురంలో పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పార్లమెంటు రైతు సంఘం అధ్యక్షులు గోపు సత్యనారాయణ, మండల ప్రెసిడెంట్ కుంచె నాని ,మరియు తెలుగుదేశం పార్టీ టౌన్ ప్రధాన కార్యదర్శి వెంకన్న, టౌన్ ప్రెసిడెంట్ ఇలియాస్ భాష పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉంగుటూరు** : ఉంగుటూరు మండలం తేలప్రోలు గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు డాక్టర్ అరుమాళ్ళ వెంకట కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కార్య నిర్వాహక కార్యదర్శి రమేష్, నియోజకవర్గ తెలుగు యువత కార్యదర్శి దూద్ల కుమార్, వెంకటేశ్వరరావు, సత్యం నారాయణ, రామ్మోహన్ పాల్గొన్నారు**ప్రజాశక్తి-అవనిగడ్డ** : అవనిగడ్డలో పార్టీ కార్యాలయం వద్ద 20 కేజీల భారీ కేకును మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ కేక్ కట్ చేశారు. నాయకులు కొల్లూరి వెంకటేశ్వరరావు, బం డే రాఘవ, లుక్కా శ్రీనివాసరావు, బర్మా శ్రీనివాసరావు, ఎలవర్తి చిన్న పాల్గొన్నారు**ప్రజాశక్తి-గుడివాడ** : స్థానిక టిడిపి కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో పట్టణ, రూరల్ మండలాల అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళీలు కేక్ కట్ చేశారు. అలాగే ఎన్‌ఆర్ఐ వెనిగండ్ల ఫౌండేషన్ అధినేత వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో కూడా వేడుకలు జరిగాయి.

మచిలీపట్నంలో...

అవనిగడ్డలో...

ఉంగుటూరులో...

చేగువేరా వారసులకు ఘన స్వాగతం

విజయవాడ హోటల్ గేట్ వేలో అలైద గువేరా, ఎస్తిఫినా గువేరాలకు స్వాగతం, విమానాశ్రయంలో అలైదాతో వికెఆర్ కళాశాల విద్యార్థుల కరచాలనం (కింద)

విజయవాడలో సోమవారం పర్యటించిన చేగువేరా వారసులకు ఘన స్వాగతం లభించింది. ఉదయం 9.30 గంటలకు గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్న చేగువేరా కుమార్తె అలైద గువేరా, మనుమరాలు ఎస్తిఫినా గువేరాలకు సిపిఎం, సిపిఐ నాయకులు, విద్యార్థులు స్వాగతం పలికారు. సాయంత్రం ఐదు గంటలకు విజయవాడలోని ఎంబి విజ్ఞాన కేంద్రంలో జరిగిన క్యూబా సంఘీభావ సభలో వారు పాల్గొన్నారు. అంతకుముందు లబ్బీపేటలోని దుర్గా మల్లేశ్వర సిద్ధార్థ మహిళా కళాశాలలో ఏర్పాటు చేసిన సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో ముచ్చటించారు. అనంతరం పలువురు మహిళా సంఘాల నేతలు, కళాశాల నిర్వాహకులు చేగువేరా వారసులను సన్మానించారు.

సిద్ధార్థ మహిళా కళాశాలలో అలైద గువేరా, ఎస్తిఫినా గువేరాలకు సన్మానం

ఎంబివికెలో జరిగిన సభకు హాజరైన ప్రజలు

సిద్ధార్థ మహిళా కళాశాలలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న అలైద గువేరా

సిద్ధార్థ మహిళా కళాశాల విద్యార్థినులతో అలైద గువేరా, ఎస్తిఫినా గువేరా

హ్యూందాయ్ కార్లు విడుదల

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: నగరంలోని సాయి స్వర్ణ హ్యూందాయ్ షోరూమ్‌లో సోమవారం హ్యూందాయ్ న్యూ ఆరా, న్యూగ్రాండ్ ఐ కార్లును ఎస్‌బిఐ గవర్నరుపేట చీఫ్ మేనేజర్ కె.రమేష్‌బాబు నగర మార్కెట్లోకి ఆవిష్కరించారు. హ్యూందాయ్ కార్లు వినియోగదారులను ఎంతగానో ఆకట్టుకుంటాయని, కార్లును ఆవిష్కరించడం ఆనందంగా ఉందన్నారు. షోరూమ్ జనరల్ మేనేజర్ భగత్‌సింగ్ మాట్లాడుతూ కొత్త మోడల్ కార్లలో అనేకప్రత్యేకతలు ఉన్నాయన్నారు. ఆరాలో మల్టీ ఇన్ఫర్మేషన్ డిస్‌ప్లేతో క్లస్టర్, వైర్‌లెస్ ఫోన్ ఛార్జర్, ఆటోమేటిక్ హెడ్‌ల్యాంప్, సైడ్ ఎయిర్‌బ్యాగ్, కర్టన్ ఎయిర్ బ్యాగ్, టైర్ ప్రెషర్ మానిటరింగ్ సిస్టమ్స్ ఉన్నాయన్నారు. ఈ కారు ఆరు ఆకర్షణీయమైన రంగులలో లభిస్తుందని, దీని ప్రారంభ ధర రు. 6.29 లక్షలు అని తెలిపారు. మరోకొత్త గ్రాండ్ ఐ నియోస్ కారు క్రూజ్ కంట్రోల్, వైర్‌లెస్ ఫోన్ ఛార్జర్, స్మార్ట్ కీ పుష్ బటన్ స్టార్ట్, వంటి సదుపాయాలు ఉన్నాయన్నారు. ఈ కారు రూ.5.69 లక్షలు ఉందన్నారు. కస్టమర్లు విజయవాడ రామవరప్పాడు రింగు వద్ద గల సాయిస్వర్ణ హ్యూందాయ్ షోరూమ్‌లో రూ.11 వేలు చెల్లించి బుకింగ్ చేసుకోవచ్చని తెలిపారు.

ఇష్టంతో చదవాలి

ప్రజాశక్తి-వత్సవాయి: ప్రతి విద్యార్థి ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఇస్రో శాస్త్రవేత్త డాక్టర్ ఎన్.వెంకటేశ్వరావు అన్నారు. మండలంలోని భీమవరంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సోమవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నతంగా ఎదగాలన్నారు. పాఠశాల స్థాయిలోనే విద్యార్థులు తాము ఏమి కావాలో నిర్ణయించుకొని ఆ లక్ష్యం దిశగా అడుగులు వేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పివిడిఎల్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

హాకీ క్రీడాకారుల నిరసన

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: హాకీ క్రీడాకారులకు న్యాయం చేయాలని ఆంధ్రప్రదేశ్ సీనియర్ హాకీ క్రీడాకారుల కన్వీనర్ గురు భాస్కరరావు డిమాండ్ చేశారు. హాకీ ఆంధ్ర ప్రదేశ్ చట్టప్రకారం ఎన్నికలు జరపాలని, శాప్ నిబంధన ప్రకారం హాకీ క్రీడాకారులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం వద్ద హాకీ ఆంధ్రప్రదేశ్ వ్యవహరిస్తున్న తీరుపై 13 జిల్లాల నుండి సీనియర్ హాకీ క్రీడాకారులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీనియర్ ఆర్కే క్రీడాకారులు గురు భాస్కర్, సాయికుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో పేద క్రీడాకారులను జీవితాలతో చెలగాటం ఆడుతున్న ఆకీ ఆంధ్రప్రదేశ్ పై రాష్ట్ర ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. హాకీ ఆంధ్రప్రదేశ్ నిర్వాహకులు జారీ చేసిన సర్టిఫికెట్స్ దేశంలో ఎక్కడా అమల్లోకి తీసుకోవడం లేదని, ఆఖీరాణి ఎంబిబిఎస్ విద్యార్థులకు హాకీ సర్టిఫికెట్లను లక్షల రూపాయలకు అమ్ముకున్నారని ఇలాంటి ఘటనలపై ప్రభుత్వం విచారణ జరిపి వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

స్కూల్ బస్సు డ్రైవర్లకు అవగాహన

ప్రజాశక్తి-కంచికచర్ల: ప్రజలు రోడ్డు భద్రతా నియమాలు, ట్రాఫిక్ నిబంధనలు అనుసరిస్తే క్షేమంగా గమ్యస్థానానికి చేరడంతో పాటు రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని నందిగామ ఏసిపి జి నాగేశ్వరరెడ్డి అన్నారు. జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా సోమవారం మండల పరిషత్ ఆవరణలో సీఐ నాగేంద్రకుమార్ ఆధ్వర్యంలో పాఠశాలలు, కళాశాలల బస్సు డ్రైవర్లకు అవగాహన కల్పించారు. మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాజు మాట్లాడుతూ ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

రక్తదాతలు ప్రాణదాతలతో సమానం : కలెక్టర్

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ: రక్తదాతలు ప్రాణదాతలతో సమానమని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, నలంద డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలోని నలందడిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు, కలెక్టర్ ఎస్.డిల్లీరావు ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ నేతాజీ సుభాష్‌చంద్రబోస్ జయంతిని పురస్కరించుకుని యువత రక్తదానానికి ముందుకు రావడం అభినందనీయమన్నారు. స్వాతంత్ర్యం కోసం పోరాడిన కీర్తి కిరీటం, మరణంలేని అమరుడు సుభాష్‌చంద్రబోస్ అని అన్నారు. ప్రమాదానికి గురి అయినప్పుడు, అత్యవసర శస్త్రచికిత్సల సమయంలో రక్తం అవసరం ఉంటుందన్నారు. రక్తాన్ని దానం మాత్రమే చేయవచ్చునని ఉత్పత్తి చేయలేమన్నారు. రక్తం అవసరమయ్యే జీవితాలకు రక్తదాతలే ప్రాణదాతలన్నారు. 18 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల వయస్సు వరకు రక్తదానం చేయవచ్చునని, జీవిత కాలంలో ఒక వ్యక్తి దాదాపు 168 సార్లు రక్తాన్ని దానం చేయవచ్చునన్నారు. రక్తదానంతో నీరసించి పోతామనే అపోహను తొలగించి రక్తదానం చేసిన ప్రతీ సారి ఆరోగ్యవంతమైన కొత్త రక్తాన్ని పొందగలుగుతామనే విషయాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లి రక్తదానం వైపు మొగ్గు చూపేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డాక్టర్ జి.సమరం, నలంద డిగ్రీ ప్రిన్సిపల్ యం.అనురాధ, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ వి.వెంకటేశ్వరరావు, ప్లేస్మెంట్ ఆఫీసర్ చంద్రగిరి పాల్గొన్నారు.

పౌష్టికాహారం పంపిణీ చేసిన రెడ్‌క్రాస్

పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవడం ద్వారా క్షయవ్యాధిని నివారించవచ్చునని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు అన్నారు. ప్రధానమంత్రి టిబి ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, ఇండియన్ రెడ్ క్రాస్ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ ఆవరణంలో క్షయ వ్యాధి గ్రస్తులకు పౌష్టికాహారం కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని కలెక్టర్ డిల్లీరావు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సుమారు రెండు వేల మందికి పైగా క్షయ వ్యాధితో బాధపడుతున్న బాధితులు ఉన్నారని, వారందరికి పౌష్టికాహార కిట్లను అందించి, రోగ నిరోధక శక్తిని పెంచడం ద్వారా క్షయ వ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డాక్టర్ జి.సమరం, కార్యదర్శి డాక్టర్ ఇళ్లా రవి, జిల్లా టిబి కంట్రోలింగ్ అధికారి డాక్టర్ ఉషారాణి పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.